**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499


యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | మంగళవారం 04-03-2025 | సంపుటి : 11 | సంచిక : 51 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.



## గిర్ అభయారణ్యంలో పర్యటించిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుజరాత్ పర్యటనలో ఉన్నారు. సోమవారం ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా, ప్రధాని మోదీ జునాగఢ్ జిల్లాలోని గిర్ జాతీయ ఉద్యానవనంలో జంగిల్ సఫారీని ఆస్వాదించారు. ఆదివారం రాత్రి గిర్ జాతీయ ఉద్యానవనంలో ఉన్న రాష్ట్ర అటవీ శాఖ అతిథి గృహం సింగ్ సదన్‌కు ప్రధాని మోదీ చేరుకున్నారు. రాత్రి విశ్రాంతి తర్వాత సోమవారం ఉదయం జంగిల్ సఫారీకి వెళ్ళారు. ఆదివారం సాయంత్రం ప్రధాని మోదీ సోమనాథ్ ఆలయంలో ప్రార్థనలు చేశారు.ప్రధాని మోదీ సఫారీలో వెళ్తుండగా నేషనల్ పార్క్‌లో సింహాలు సూర్యరశ్మిని ఆస్వాదిస్తూ కనిపించాయి. ఆ దృశ్యాలను తన చేతిలోని కెమెరాలో బంధిస్తూ ముందుకు సాగారు. మధ్యలో ఒకచోట జీపు ఆపించి ప్రధానమంత్రి పలాష్ పువ్వులు కోశారు. వసంతకాలంలో మాత్రమే ఈ పువ్వులు విరబూనిస్తాయి. ఈ విశేషాలను చెప్తూ వన్యప్రాణులను సంరక్షించి, వాటి వైవిధ్యాన్ని కాపాడాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ భూమిపై జీవవైవిధ్యం, వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 'ఈ రోజు ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా, ఈ భూమి అద్భుతమైన జీవవైవిధ్యాన్ని కాపాడటానికి మన అంకితభావాన్ని ప్రకటిద్దాం' అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వామ్యులు అవ్వాల్సిన అవసరం ప్రధాని పేర్కొన్నారు.

## చిట్‌ఫండ్స్ బాధితులను ఆదుకొనే దిశగా చర్యలు

అమరావతి, మార్చి 03: నరసరావుపేటకు చెందిన సాయి సాధన చిట్‌ఫండ్స్ బాధితులను ఆదుకొనే దిశగా చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజల్ని మోసం చేసిన వాళ్లు.. కోర్టులో లొంగిపోయామంటే సరిపోదని ఆయన పేర్కొన్నారు. బాధితులకు పూర్తి న్యాయం చేయాలని ఆయన తెలిపారు. సోమవారం ఉండవల్లిలోని తన నివాసం వద్దకు వచ్చిన సాయి సాధన చిట్‌ఫండ్స్ బాధితుల్ని చూసి ముఖ్యమంత్రి చంద్రబాబు.. తన కాన్వాయ్ ఆపారు.ఈ సందర్భంగా తమకు రూ. 250 కోట్లకు చిట్ ఫండ్స్ కంపెనీ శఠగోపం పెట్టిందంటూ సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా బాధితులు వినతులు అందజేశారు. ఈ చిట్ ఫండ్స్ మోసం కారణంగా దాదాపు 600 బాధిత కుటుంబాలు రోడ్డు మీద పడ్డాయని సీఎం చంద్రబాబుకుకు బాధితులు వివరించారు. ఇక చిట్ ఫండ్స్ కంపెనీ అధినేత పాలడుగు పుల్లారావు 40 రోజుల క్రితమే కోర్టులో లొంగిపోయారని సీఎం దృష్టికి బాధితులు తీసుకు వెళ్లారు. దాదాపు 10 నిమిషాల పాటు.. సీఎం చంద్రబాబు బాధితల గోడును విన్నారు. అనంతరం వారి ఆవేదన చూసి సీఎం చంద్రబాబు పైవిధంగా స్పందించారు.ఉమ్మడి గుంటూరు జిల్లాలోని నరసరావుపేటలో సాయి సాధన



చిట్స్ పండ్స్‌ను పాలడుగు పుల్లారావు స్థాపించారు. నమ్మకంగా వందల కోట్లు చీటీలు కట్టించుకున్నారు. అనంతరం బోర్డు తిప్పేసి.. అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. దీంతో ఇందులో నగదు పెట్టిన వారంతా లబోదిబోమన్నారు. ఆ క్రమంలో జిల్లాలోని పలు పోలీసు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. కానీ ఫలితం లేకపోవడంతో పలువురు కోర్టును ఆశ్రయించారు.

## జీఎంసీ బాలయోగికి మంత్రి లోకేష్ నివాళి

అమరావతి: దేశంలోనే అత్యున్నతమైన లోక్ సభ తొలి దళిత స్పీకర్ గా సేవలందించి దేశ రాజకీయాల్లో తనదైన ముద్రవేసిన కోనసీమ ముద్దుబిడ్డ, టీడీపీ నేత స్వర్గీయ జీఎంసీ బాలయోగి వర్ధంతి సందర్భంగా విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేసిన మహోన్నత వ్యక్తి బాలయోగి అని, సామాన్య కుటుంబంలో జన్మించి అత్యున్నతమైన లోక్ సభ స్పీకర్‌గా ఎదిగిన బాలయోగి జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. రాష్ట్రానికి, దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ బాలయోగి ఆశయసాధనకు ప్రతి ఒక్కరం పునరంకితమవుదామని మంత్రి లోకేష్ పిలుపిచ్చారు.




## బాబుతో పవన్ భేటీ.. ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఎన్నికపై చర్చ..

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్, వివిధ శాఖలకు కేటాయింపులపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్చించారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను బ్యాలెన్స్ చేస్తూ కేటాయింపులు ఉన్నాయని పవన్ అభిప్రాయ పడినట్లు తెలుస్తోంది. మే నుంచి ప్రారంభించే తల్లికి వందనం, అన్నదాత పథకాలపై భేటీలో చర్చించారు. అలాగే, ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల ఎన్నికపైన ఇద్దరి నేతల మధ్య చర్చ వచ్చినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపైనా సమావేశంలో చర్చించారని సమాచారం. అసెంబ్లీలోని చంద్రబాబు చాంబర్‌లో దాదాపు గంటపాటు ఇరువురి నేతల భేటీ




జరిగింది.కాగా, రాష్ట్రంలో ఐదు ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ స్థానాలకు నేడు నోటిఫికేషన్ విడుదల అయింది. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్ దాఖలు చేసుకునే అవకాశం ఉంది. 11న నామినేషన్ల పరిశీలనకు, 13న నామినేషన్ల ఉపసంహరణకు అధికారులు గడువు ఇచ్చారు. ఈ నెల 20న పోలింగ్ జరగనుండగా అదే రోజు సాయంత్రం కౌంటింగ్ జరుగుతుంది. జంగాకృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్ బాబు, యనమల రామకృష్ణుడుల పదవీకాలం ఈనెల 29తో ముగియనుంది. దీంతో ఐదు ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ స్థానాలకు సాధారణ పరిపాలనా శాఖ సీఈవో వివేక్ యాదవ్ నోటిఫికేషన్ విడుదల చేశారు.

## పదోతరగతి హాల్‌టికెట్లు విడుదలపై అప్‌డేట్...

అమరావతి: పదోతరగతి విద్యార్థుల కోసం ఏపీ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. పదోతరగతి పబ్లిక్ పరీక్ష, మార్చి 2025 హాల్ టిక్కెట్‌లు ఇవాళ మధ్యాహ్నం 2:00 గంటల నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. అధికారిక వెబ్‌సైట్ (ఎబవ.జీజూ.ఙనీల.తిని)లో అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పింది. మీ పాఠశాల ద్వారా లాగిన్ చేసుకోవచ్చని తెలిపింది. మన మిత్ర, ఏపీ ప్రభుత్వ వాట్సాప్ సేవల ద్వారా (9552300009), విద్యా సేవలను పొందవచ్చని పేర్కొంది. దరఖాస్తు సంఖ్య, విద్యార్థుల ఐడీ, పుట్టిన తేదీని నమోదు చేయడం ద్వారా హాల్ టిక్కెట్‌లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఏపీ ప్రభుత్వం తెలిపింది.ఎస్సెస్సీ పరీక్షల హాల్ టికెట్లు వాట్సాప్ గవర్నెన్స్ మనమిత్ర ద్వారా ఈ మధ్యాహ్నం 2 గంటల నుంచి పొందవచ్చని మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఎబవ.జీ జూ.ఙనీల.తిని వెబ్‌సైట్‌లో స్కూల్ లాగిన్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ప్రకటించారు. అలాగే వాట్సావ్‌లోని



మనమిత్ర ద్వారా (9552300009)ఎడ్యుకేషనల్ సర్వీస్‌ను సెలెక్ట్ చేయడం ద్వారా హాల్ టికెట్లు పొందవచ్చని స్పష్టం చేశారు. అప్లికేషన్ నెంబర్ లేదా విద్యార్థి ఐడీ, జన్మదిన తేదీ ద్వారా హాల్ టికెట్లు పొందవచ్చని చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో తెలిపారు. ఆల్ ది బెస్ట్, కీప్ సైనింగ్ అని మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు.

## ఎమ్మెల్యేలకు సీట్ల కేటాయింపుపై డిప్యూటీ స్పీకర్ ప్రకటన



అమరావతి, మార్చి 3: ఏపీ శాసనసభలో ఎమ్మెల్యేలకు సీట్లను కేటాయించారు. ఈ మేరకు సోమవారం సభలో సీట్ల కేటాయింపుపై డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు ప్రకటన చేశారు. ట్రెజరీ బెంచ్‌గా ముందు వరుసలో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, మంత్రులకు సీట్లు కేటాయించారు. అనంతరం చీఫ్ విప్, ముఖ్యమంత్రి చంద్రబాబుకు 1 నెంబరు సీట్ కేటాయించగా.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు 39 నెంబరు సీట్‌ను నిర్ణయించారు. ఇక మాజీ ముఖ్యమంత్రిగా, వైసీపీ శాసనసభా పక్షనేతగా ఉన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రతిపక్ష బెంచ్‌లో ముందు వరుస సీట్ కేటాయించారు.కాగా.. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఘోర ఓటమిని చవిచూసింది. కేవలం 11 సీట్లకు మాత్రమే ఫ్యాన్ పార్టీ పరిమితమైంది. అయితే పదకొండు సీట్లు వచ్చినప్పటికీ తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ ఆ పార్టీ పోరాడుతూనే ఉంది. ప్రతిపక్ష హోదా ఇస్తానే అసెంబ్లీకి వస్తామని లేదంటే రామని వైసీపీ నేతలు చెబుతున్నారు. అలాగే జగన్ కూడా ప్రతిపక్ష హోదా ఇచ్చేదాకా అసెంబ్లీ మొహం చూసేది లేదని అన్నారు. కానీ.. యూటర్న్ తీసుకున్న ఇప్పుడు జరుగుతున్న సమావేశాలకు కేవలం అటెండెన్స్ కోసమే సమావేశాలకు వచ్చారు. అది కూడా తొలిరోజు గవర్నర్ ప్రసంగం రోజున మాత్రమే జగన్ అసెంబ్లీకి వచ్చి కేవలం కొద్ది నిమిషాలు మాత్రమే ఉన్నారు. ప్రతిపక్ష ఇవ్వనందున బాయ్‌కాట్ చేస్తున్నామంటూ సభ నుంచి వెళ్లిపోయారు జగన్. ఈ క్రమంలో శాసనసభలో సీట్ల విషయంలో డిప్యూటీ స్పీకర్ రఘురామ తీసుకున్న నిర్ణయం జగన్‌కు గుడ్‌న్యూస్ అనే చెప్పుకోవచ్చు. జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వనప్పటికీ ఆయన కూర్చునే సీటు మాత్రం ప్రతిపక్ష బెంచ్ ముందు వరుసలోనే కేటాయించారు. దీంతో ఇకపై సమావేశాలు ఎప్పుడు జరిగినా ఎవరికి కేటాయించిన సీట్లలోనే వారు కూర్చోవాల్సి ఉంటుంది.

### ఆ ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుంది: ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి..

రాజమహేంద్రవరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం (జూఖీఅఖ ఉనీలబి) చేసిన అప్పులను సైతం చంద్రబాబు ) ప్రభుత్వమే తీరుస్తోందని చెప్పారు. ఈ మేరకు జగన్ సర్కార్ చేసిన రూ.43 వేల కోట్ల అప్పులను తమ ప్రభుత్వమే చెల్లించినట్లు వెల్లడించారు.వైసీపీ హయాంలో ఏపీ రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని, కోట్ల రూపాయలు ఖర్చు చేసి 20 వేల కిలోమీటర్ల రహదారులను బాగు చేసినట్లు ఎమ్మెల్యే గోరంట్ల తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఏపీ బడ్జెట్(2025-26) తొలిసారిగా రూ.3 లక్షల మార్కు దాటిందని, ఆ ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని చెప్పుకొచ్చారు. ఈసారి బడ్జెట్ కేటాయింపుల్లో ప్రతి రంగానికీ తగిన ప్రాధాన్యత ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.


## ఎమ్మెల్యేలకు సీట్ల కేటాయింపుపై డిప్యూటీ స్పీకర్ ప్రకటన


అమరావతి, మార్చి 3: ఏపీ శాసనసభలో ఎమ్మెల్యేలకు సీట్లను కేటాయించారు. ఈ మేరకు సోమవారం సభలో సీట్ల కేటాయింపుపై డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు ప్రకటన చేశారు. ట్రెజరీ బెంచ్‌గా ముందు వరుసలో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, మంత్రులకు సీట్లు కేటాయించారు. అనంతరం చీఫ్ విప్, విప్ లకు సీట్లను కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఆపై సీనియారిటీ ప్రాతిపదికన ఎమ్మెల్యేలకు సీట్లను కేటాయించారు.ముఖ్యమంత్రి చంద్రబాబుకు 1 నెంబరు సీట్ కేటాయించగా.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు 39 నెంబరు సీట్‌ను నిర్ణయించారు. ఇక మాజీ ముఖ్యమంత్రిగా, వైసీపీ శాసనసభా పక్షనేతగా ఉన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రతిపక్ష బెంచ్‌లో ముందు వరుస సీట్ కేటాయించారు.కాగా.. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఘోర ఓటమిని చవిచూసింది. కేవలం 11 సీట్లకు మాత్రమే ఫ్యాన్ పార్టీ పరిమితమైంది. అయితే పదకొండు సీట్లు వచ్చినప్పటికీ తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ ఆ పార్టీ పోరాడుతూనే ఉంది. ప్రతిపక్ష హోదా ఇస్తానే అసెంబ్లీకి వస్తామని లేదంటే రామని వైసీపీ నేతలు చెబుతున్నారు. అలాగే జగన్ కూడా ప్రతిపక్ష హోదా ఇచ్చేదాకా అసెంబ్లీ మొహం చూసేది లేదని అన్నారు. కానీ.. యూటర్న్ తీసుకున్న



ఇప్పుడు జరుగుతున్న సమావేశాలకు కేవలం అటెండెన్స్ కోసమే సమావేశాలకు వచ్చారు. అది కూడా తొలిరోజు గవర్నర్ ప్రసంగం రోజున మాత్రమే జగన్ అసెంబ్లీకి వచ్చి కేవలం కొద్ది నిమిషాలు మాత్రమే ఉన్నారు. ప్రతిపక్ష ఇవ్వనందున బాయ్‌కాట్ చేస్తున్నామంటూ సభ నుంచి వెళ్లిపోయారు జగన్. ఈ క్రమంలో శాసనసభలో సీట్ల విషయంలో డిప్యూటీ స్పీకర్ రఘురామ తీసుకున్న నిర్ణయం జగన్‌కు గుడ్‌న్యూస్ అనే చెప్పుకోవచ్చు. జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వనప్పటికీ ఆయన కూర్చునే సీటు మాత్రం ప్రతిపక్ష బెంచ్ ముందు వరుసలోనే కేటాయించారు. దీంతో ఇకపై సమావేశాలు ఎప్పుడు జరిగినా ఎవరికి కేటాయించిన సీట్లలోనే వారు కూర్చోవాల్సి ఉంటుంది.

# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...?

హైదరాబాద్, మార్చి 3, తెలంగాణలో రాజకీయాలు రోజురోజుకు రసవత్తరంగా మారుతున్నాయి. ఇప్పటికే అధికార ప్రతిపక్ష నేతల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లతో ఎప్పుడు ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయోనన్న ఆసక్తి నెలకొనగా.. ఇలాంటి సందర్భంలో అనూహ్య పరిణామం నెలకొంది. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌పై హస్తం పార్టీ వేటు వేసింది. పార్టీ నుంచి తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేసింది. గత కొంతకాలంగా బీసీ నినాదం ఎత్తుకున్న తీన్మార్ మల్లన్న వేదిక దొరికినప్పుడల్లా సొంత పార్టీలోని ఓ వర్గం నేతలపై అనుచిత వ్యాఖ్యలతో నిందిస్తుండటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. దీంతో పాటు.. రేవంత్ రెడ్డి సర్కార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే రిపోర్టుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయటమే కాకుండా.. ఆ నివేదికను కాల్చేయటం కూడా తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో.. పార్టీ నాయకత్వం మల్లన్న తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయటమే కాకుండా క్షమశిక్షణా చర్యల కింద అతన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసింది.ఇంతవరకు అందరూ ఊహించిందే. కానీ.. ప్రస్తుతం బీసీ రాగం ఎత్తున్న తీన్మార్ మల్లన్న తర్వాత ఏం చేయబోతున్నారు.. ఎలాంటి రాజకీయ ముందడుగు వేయనున్నారన్నది తెలంగాణ పాలిటిక్స్‌లో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అయితే.. గత కొంత కాలంగా తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ రాబోతుందని సోషల్ మీడియాలో జోరుగా వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీంతో తీన్మార్ మల్లన్న సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించనున్నారా.. లేదంటే మరేదైనా పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారా అన్నది ఉత్కంఠగా మారింది.అయితే.. అన్ని పార్టీల్లోనూ ఉన్నత కులస్థులే ఉన్నారని.. బీసీలకు ప్రాతినిధ్యం లేకుండా పోతోందంటూ ప్రతిసారి తన గళాన్ని వినిపిస్తున్న తీన్మార్ మల్లన్న.. బీసీ నినాదంతో కొత్త పార్టీ పెట్టనున్నారన్న అభిప్రాయాలు పెద్ద ఎత్తున వ్యక్తమవుతున్నాయి. ఇందుకు బలం చేకూర్చేలా.. ఇప్పటికే "అవసరమైతే బీసీలంతా కలిసి ఓ పార్టీ పెడతాం" అంటూ ఆర్. కృష్ణయ్య, వట్టే జానయ్య లాంటి బీసీ సీనియర్ నాయకులు బహిరంగంగానే ప్రకటనలు చేశారు. దీంతో.. బీసీ నాయకులందరినీ ఒక్కతాటిపైకి తీసుకొచ్చేందుకు నడుం బిగించిన తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ పెట్టే దిశగానే అడుగులు వేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు జనాలు.అయితే.. గత కొంతకాలంగా తెలంగాణ రాజకీయాల్లో



నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో.. గత నెలలో నిర్వహించిన వరగంల్ బీసీ సభలోనే తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ ప్రకటిస్తారన్న ప్రచారం జోరుగా సాగింది. అయితే.. ఆ ప్రచారం మాత్రం నిజం కాలేదు. కాగా.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ తనను సస్పెండ్ చేయటంతో.. ఇక ఎలాంటి అడ్డంకులు లేవని.. కొత్త పార్టీ పెట్టటం ఖాయమంటూ ఆయనకు మద్దతిచ్చే వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. బీసీ నినాదం వల్లే కాంగ్రెస్ పార్టీ మల్లన్నను సస్పెండ్ చేసిందని.. బీసీల మద్దతు ఆయనకు ఇప్పటికే కావాల్సినంత వచ్చిందని చెప్తున్న ఆయన మద్దతుదారులు.. కొత్త పార్టీ పెట్టేందుకు ఇదే సరైన సమయమని అభిప్రాయపడుతున్నారు. అయితే.. బీసీ సంఘాల నాయకులతో చర్చించిన తర్వాతే తన రాజకీయ భవిష్యత్‌పై మల్లన్న అధికారికంగా ప్రకటన చేయనున్నారన్న టాక్ వినిపిస్తోంది.ఇదిలా ఉంటే.. మరో ఆసక్తికర చర్చ కూడా సోషల్ మీడియాలో నడుస్తోంది. తీన్మార్ మల్లన్న గతంలో బీజేపీలో చేరగా.. కొన్ని కారణాల వల్ల బయటికి వచ్చి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీతో దోస్తీ కట్టిన విషయం తెలిసిందే. అయితే.. గత కొంతకాలంగా బీసీ నినాదాన్ని గట్టిగానే వినిపిస్తున్న బీజేపీ పార్టీలోకి.. తీన్మార్ మల్లన్న మళ్లీ వెళ్లే అవకాశం కూడా లేకపోలేదన్న టాక్ వినిపిస్తోంది.ఇది ఒక వాదన అయితే.. తీన్మార్ మల్లన్న తెలంగాణ టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారన్న ఆసక్తికర టాక్ నడుస్తోంది. కొంతకాలంగా తెలంగాణలో టీడీపీ యాక్టివ్ అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తుండగా.. సరైన నాయకుడు ముందుకు రావటం లేదు. అయితే.. టీడీపీ ముందు నుంచి బీసీల పార్టీగా పేరున్న నేపథ్యంలో.. రాష్ట్ర అధ్యక్షుడి పదవి కూడా ఖాళీగానే ఉ ండటంతో.. తీన్మార్ మల్లన్నకు ఇది కలిసొచ్చే అంశమేనన్న విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్సీగా గెలిచిన తీన్మార్ మల్లన్న? తనదైన శైలిలోనే ముందుకెళ్లే ప్రయత్నం చేశారు. బీసీ నినాదాన్ని బలంగా వినిపించే దిశగా అడుగులు వేశారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ?. పలువురు నేతల తీరును సూటిగా ప్రశ్నించటం మొదలుపెట్టారు. కొన్ని వేదికలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయటంతో? తీన్మార్ మల్లన్న వ్యవహారం కాంగ్రెస్ లో హాట్ టాపిక్ గా మారింది. వచ్చేది బీసీ రాజ్యమేనని? ఇందుకోసం ఎక్కడివరకైనా పోరాటం చేస్తామంటూ ప్రకటనలు కూడా చేశారు.ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన కులగణన వివరాలను తీన్మార్ మల్లన్న తీవ్రంగా వ్యతిరేకించారు. బీసీల లెక్కలను తక్కువ చేసే కుట్ర జరిగిందని.. కేసీఆర్ చేసిన సర్వేనే కరెక్ట్ అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు ఆ నివేదికను కాల్చి నిరసన వ్యక్తం చేశారు. ఇక వరంగల్ వేదికగా నిర్వహించిన బీసీ సభలో?. ఓ సామాజికవర్గంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆ వర్గం వారు గాంధీ భవన్ లోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేశారు. ఫలితంగా తీన్మార్ మల్లన్న తీరు? కాంగ్రెస్ పార్టీలో రచ్చకు దారి తీసింది. ఆయనపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు తెరపైకి వచ్చాయి. షోకాజ్ నోటీసులు ఇవ్వగా.. మల్లన్న నుంచి వివరణ రాలేదు. దీంతో ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ సస్పెన్షన్ వేటు వేయటంతో? తీన్మార్ మల్లన్న దారెటు అన్న చర్చ జోరుగా జరుగుతోంది. అయితే బీసీ వాదంతో కొత్త పార్టీ ప్రకటిస్తారనే వాదన కూడా వినిపిస్తోంది. మరోవైపు కొత్త పార్టీ కాకుండా?. ఓ ప్రాంతీయ పార్టీలో చేరుతారని? ఆ పార్టీ పగ్గాలు ఆయన చేతికే వస్తాయన్న అభిప్రాయాలు, విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. ఇవన్నీ కాకుండా?. గతంలో మాదిరిగా తిరిగి బీజేపీ పార్టీలో చేరుతారా..? అన్న ప్రశ్నలు కూడా తెరపైకి వస్తున్నాయి. ప్రస్తుత పరిణామాల మధ్య తీన్మార్ మల్లన్న? బీసీ వర్గాలకు చెందిన మేథావులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఏ విధంగా ముందుకెళ్లాలనే దానిపై సమాలోచనలు చేస్తున్నారని సమాచారం. అయితే నిజంగానే కొత్త పార్టీ ప్రకటించి జనాల్లోకి వెళ్తారా..? లేక బీసీ సంఘాలతో కలిసి పోరాటం చేస్తారా..? అనేది తేలాల్సి ఉ ంది..! మరోవైపు.. ముందు నుంచి బహుజన సమాజం కోసమే తన యుద్ధం అంటూ నినదిస్తున్న మల్లన్న.. బీఎస్పీ పార్టీవైపు కూడా అడుగులు వేసే అవకాశాలు లేకపోలేదంటూ సోషల్ మీడియాలో మరో చర్చ నడుస్తోంది. ఇన్ని విశ్లేషణలు, అంచనాల మధ్య.. తీన్మార్ మల్లన్న ఏం చేయబోతున్నారు.. ఎటువైపు అడుగులు వేయనున్నా రన్నది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# నీటి సమస్యలకు జలమండలి చెక్

హైదరాబాద్, మార్చి 3, హైదరాబాద్ నగరంలో సమ్మర్ టెన్షన్ మె?దలైంది. ఎండా కాలం వచ్చిందంటే చాలా ప్రాంతాల్లో నీటి కొరత ఏర్పడుతుంది. గతేడాది ట్యాంకర్లతో కొందరు నీటికి తెప్పించుకున్నారు. ఈ ఏడాది కూడా పలు ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. ఇప్పుడే ట్యాంకర్లతో నీటిని తెప్పించుకున్నారు. కొందరు అధిక డబ్బులు చెల్లించి మరీ ట్యాంకర్లతో నీటిని తెప్పించుకుంటున్నారు. అయినా కొన్ని ప్రాంతాల్లో నీటి కొరత ఉంటుంది. బస్తీల్లో అయితే నీటి సమస్య మరింత ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ జలమండలి అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు.ఉస్మాన్‌సాగర్ నుంచి హైదరాబాద్ నగరానికి నీటిని తరలించేందుకు ప్రస్తుతం ఉన్న కాండ్యూట్‌కు సమాంతరంగా మరో పైపులైను ఏర్పాటుకు రెడీ అయ్యారు. హైదరాబాద్ నగరంలో తాగునీటి అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఉస్మాన్‌సాగర్ నుంచి అదనంగా నీటిని తీసుకునేందుకు వీలుగా సమాంతరంగా కొత్త పైపులైన్‌ను ప్రతిపాదించారు. దాదాపు 14.5 కిలోమీటర్ల పొడవున కొత్త పైపులైన్ వేయడానికి జలమండలి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు వందేళ్ల క్రితం ఉస్మాన్‌సాగర్ నుంచి రోజుకు 25 ఎంజీడీల నీటిని తరలించే సామర్థ్యంతో పాత కాండ్యూట్‌ను నిర్మించారు. అప్పటి నుంచి నగర అవసరాలకు కాండ్యూట్ ద్వారా నీటిని తరలిస్తున్నారు. ముందుగా ఆసిఫ్‌నగర్ ఫిల్టర్ బెడ్స్‌కు నీరు చేరుతుంది. అక్కడ జలాలు ఫిల్టర్ చేసి ఆ తర్వాత నగరంలో వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు.కాండ్యూట్ పాతది కావడంతోపాటు దానికి లీకేజీలు భారీగా ఏర్పడ్డాయి. ప్రస్తుతం జలమండలి కాండ్యూట్‌కు మరమ్మతులు చేస్తోంది. రిపేర్లు పూర్తయి లీకేజీలను అరికడితే అదనంగా మరో రెండు ఎంజీడీల నీరు నగరవాసుల అవసరాలకు అందుబాటులోకి వస్తుంది. పాత కాండ్యూట్‌ను కొనసాగిస్తూనే.. కొత్తగా ఉస్మాన్‌సాగర్ నుంచి మరో పైపులైన్ అంశాన్ని మంచి అవకాశంగా జలమండలి భావిస్తోంది. కొత్తగా నిర్మించే పైపులైన్‌ను ఇప్పుడున్న సామర్థ్యంతోనే ఏర్పాటు చేయాలా.. సామర్థ్యం పెంచాలా? అంశంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఉ స్మాన్‌సాగర్ నుంచి గ్రావిటీ ద్వారా సరఫరా కానుండటంతో అతి తక్కువ వ్యయంతో హైదరాబాద్ నగరానికి నీరు అందుబాటులోకి రానుంది. ఇదే జరిగితే సమ్మర్‌లో నీటి కష్టాలు తీరనున్నాయి.

## ప్రేమకు అడొస్తుందని ప్రియురాలి తల్లిపై దాడి చేసిన ప్రేమోన్మాది

కరీంనగర్‌రామడుగు మండలం వన్నారం అనుబంధ గ్రామమైన సుద్దాలపల్లిలో తమ ప్రేమకు అడొస్తుందనే కారణంగా ప్రియురాలి తల్లి చామంతిపై దాడి చేసి గొంతు నులిమి చంపడానికి ప్రేమోన్మాది ప్రయత్నం చేశాడు.సుద్దాలపల్లి గ్రామానికి చెందిన దూట రాజ్ కమార్, జాడి సుస్మిత గత కొంతకాలంగా ప్రేమించుకున్నారు. కూతురు ప్రేమను తల్లిని చామంతి వ్యతిరేకిస్తు సుష్మితను మందలించింది. పక్షవాతంతో మంచం పట్టిన తండ్రి పరిస్థితి వివరించి కూతురు మనసు మార్చాలని యత్నించారు. మరొక వ్యక్తితో నిశ్చితార్థం జరుగుతుందని తెలుసుకున్న నిందితుడు రాజ్ కుమార్ తమ ప్రేమకు అడ్డు వస్తుందనే నెపంతో ఎలాగైనా చామంతిని చంపాలనే కసితో బహిరంగంగానే తీవ్రంగా కొట్టాడు. గొంతు నులిమి చంపే ప్రయత్నం చేశాడు. స్థానికులు రాజ కుమార్‌ను అడ్డుకోవడంతో ప్రాణాపాయం నుంచి చామంతి బయటపడ్డారు. చామంతి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వీడియో ఎవిడెన్స్ తో రాజ్ కుమార్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## రంజాన్ టైమ్ లో హలీం స్పెషల్ ఏంటంటే...

నిజామాబాద్, మార్చి 3, హలీం.. రంజాన్ మాసంలో చాలా స్పెషల్. ఇతర సమయాల్లో హలీం లభించినా.. ఈ మాసంలో బాగా డిమాండ్ ఉంటుంది. దీన్ని తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ముస్లిం పెద్దలు చెబుతున్నారు. అలాగే దీని తయారీ విధానం, తినడం వల్ల వచ్చే లాభాల గురించి తెలుసుకుందాం.. హలీం.. దీని పేరు వినగానే నోరూరుతుంది. ఇది రంజాన్ మాసంలో చాలా స్పెషల్. హైదరాబాద్‌లో ఇది ప్రాచుర్యం పొందింది. ఇరాన్, పాకిస్తాన్, టర్కీ వంటి దేశాల్లో దీనికి డిమాండ్ ఎక్కువ. నిజాం పరిపాలన కాలంలో ఇది హైదరాబాద్‌కు చేరిందని చెబుతారు. నిజామీ ఆస్థానంలో ఉన్నతాధికారి అయిన సుల్తాన్ సైఫ్ నవాజ్ జంగ్.. హైదరాబాద్‌లో హలీమ్‌ను ప్రాచుర్యంలోకి తెచ్చారని చరిత్ర చెబుతోంది. మొదట చార్మినార్‌కు సమీపంలోని కంటోన్మెంట్ ప్రాంతంలో సైనికులకు ఫిల్లింగ్ డిష్‌గా దీన్ని ఉపయోగించారు. ఆ తర్వాత కాలక్రమంలో ఇది రంజాన్ వంటకంగా ప్రజాదరణ పొందింది.మొదటగా గోధుమలు, బార్లీ, కాయధాన్యాలను రాత్రంతా నానబెట్టాలి. తరువాత మాంసాన్ని చిన్న ముక్కలుగా కట్ చేసి సుగంధ ద్రవ్యాలతో ఉడికించాలి. నానబెట్టిన గోధుమలు, బార్లీ, కాయధాన్యాలను మెత్తగా చేసి ఉడికించిన మాంసంలో కలపాలి. ఈ మిశ్రమాన్ని నెయ్యి వేసి బాగా ఉడికించాలి. హలీం చిక్కగా తయారైన తరువాత దానిపై వేయించిన ఉల్లిపాయలు, జీడిపప్పు, కొత్తిమీరతో అలంకరించాలి.రంజాన్ మాసంలో రోజంతా ఉపవాసం ఉన్న తరువాత హలీం తినడం వల్ల శరీరానికి కావలసిన శక్తి లభిస్తుంది. హలీం చాలా పోషకమైన ఆహారం. ఇందులో ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. రంజాన్ మాసంలో హలీంను కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి తినడం ఒక సంప్రదాయం. హలీం రుచికరమైన, పోషకమైన వంటకం. రంజాన్ మాసంలో తినడానికి అనుకూలంగా ఉంటుంది.హలీంలో కేలరీలు అధికంగా ఉంటాయి కాబట్టి ఇది తక్షణ శక్తిని అందిస్తుంది. రంజాన్ మాసంలో ఉపవాసం తర్వాత హలీం తినడం వల్ల శరీరానికి అవసరమైన శక్తి లభిస్తుంది. హలీంలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. హలీంలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుంది.హలీం హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. హలీంలో కాల్షియం, ఇతర ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేస్తాయి. హలీంలో విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. హలీంలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, తద్వారా అతిగా తినడాన్ని నివారిస్తుంది. హలీంలో ఉండే పీచు పదార్థం, పోషకాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.హలీంలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి కండరాల అభివృద్ధికి సహాయపడతాయి. హలీంలో ఉండే పోషకాలు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. హలీంను మితంగా తీసుకోవడం వల్ల ఈ ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఎక్కువగా తింటే సమస్యలు కూడా రావొచ్చు అని వైద్యులు చెబుతున్నారు

## మీనాక్షి మార్క్ పాలిటిక్స్...

హైదరాబాద్, మార్చి 3,)అవును.. తెలంగాణ కాంగ్రెస్ లో క్రమశిక్షణ అవసరం. అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉన్న పార్టీలో అధికారంలో ఉన్నప్పుడు లేనప్పుడు నేతలు గాడి తప్పుతూనే ఉంటారు. పార్టీ లైన్ ను ధిక్కరించడం కేవలం పదవుల కోసమో.. లేక తమ ఇమేజ్ బిల్డప్ చేసుకోవడానికి కొందరు నేతలు విమర్శలు చేయడమే పనిగా పెట్టుకుంటారు. ఒకరికి ఒక పదవి సరిపోదు. దానికి మించి కావాలి. ఇంట్లో ఒక పదవి వచ్చినా మరొక పదవి కోసం మాటలు పెదవులు దాటుతుంటాయి. ప్రాంతీయ పార్టీల్లో అది సాధ్యం కాదు. పార్టీ అధినేతలు శాసించిన మేరకే జరుగుతుంది. జాతీయపార్టీ అయిన బీజేపీలోనూ ఇలాంటి అవలక్షణాలు మనకు కనపనడవు. కేవలం కాంగ్రెస్ లోనే కనపడతాయి.

పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు సీనియర్ నేతలను పదవులకు దూరం పెట్టినా, మొన్నటి ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వకపోయినా కిక్కురు మనలేదు. అంతెందుకు పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఆ పార్టీ అధినేత కేసీఆర్ కనుసన్నల్లోనే నడిచింది. ఆయనను కలవాలన్నా మంత్రులకే సాధ్యం కాదు. ఆయనకు నచ్చి ఇచ్చిన వారికే టిక్కెట్లు.. మెచ్చిన వారికే పదవులు. ఇలా ఉంటది రీజనల్ పార్టీలతోని. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం అందుకు భిన్నమైనది. ఎవరు ఎప్పుడు ఏం మాట్లాడతారో కూడా తెలియదు. బహిరంగ ప్రదేశాల్లో వారి ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం కాంగ్రెస్ లో ఒక ఫ్యాషన్ గా మారిపోయింది. అధిష్టానం కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇష్టారాజ్యమై పోయింది.ఇక రోజులు మారాయి. రాహుల్ గాంధీ కాలం వచ్చేసింది. పార్టీకి నష్టం కలిగించేలా మాట్లాడిన వారిని ఉపేక్షించేది లేదని స్ట్రాంగ్ వార్నింగ్ పార్టీ నేతలకు పంపారు. తీన్మార్ మల్లన్న సస్పెన్షన్ ఇందుకు ఉ దాహరణ. కాంగ్రెస్ మద్దతుతో గెలిచిన తీన్మార్ మల్లన్న తర్వాత పార్టీని ఇబ్బందులు పెట్టేలా వ్యవహరించారు. పార్టీని ఇరకాటంలో పెట్టేలా కామెంట్స్ చేశారు. ముఖ్యమంత్రి నుంచి ఎవరినీ వదలకుండా దుమ్ము దులిపేశాడు. కానీ బీసీ నేత అని కాంగ్రెస్ హైకమాండ్ స్పేర్ చేయలేదు. పార్టీ బలోపేతంగా ఉండాలంటే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేస్తూ సస్పెన్షన్ వేటు వేసింది. ఏ సామాజిక వర్గానికి చెందిన నేతకైనా మొత్తం ఆ సమాజికవర్గం వెనక రాదు. అలాగే గంపగుత్తగా ఓట్లు వెళ్లిపోవు. ప్రభుత్వ నిర్ణయాలను అనుసరించే ఏ సామాజికవర్గమైనా ఆలోచించి ఓట్లు వేస్తుంది. అది తెలియకుండా నేతలు వ్యవహరిస్తే చర్యలు ఇలాగే ఉంటాయని హస్తం పార్టీ చెప్పకనే చెప్పినట్లయింది.

### ఆస్తి కోసం కన్నతల్లిని హతమార్చిన కసాయి కొడుకు

హైదరాబాద్,ఆస్తి కోసం ఒక కసాయి కొడుకు కన్నతల్లినే హతమార్చాడు. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని డివినో విల్లాస్ లో ఘటన జరిగింది. కార్తిక్ రెడ్డి (26) మద్యానికి బానిసై ఆస్తి కోసం కుటుంబ సభ్యులతో తరచూ గొడవపడేవాడు. తల్లి రాధిక (52)పై కత్తితో దాడి చేసి హత్య చేసాడు. నిందితుడు కార్తీక్ రెడ్డి పోలీసుల అదుపులో వున్నట్లు సమాచారం

# తెలంగాణలో క్యాస్ట్ పాలిటిక్స్

హైదరాబాద్, మార్చి 3, తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. ముఖ్యంగా కులగణన తర్వాత క్యాస్ట్ పాలిటిక్స్ జోరందుకున్నాయి. ఓవైపు బీసీ నినాదం తెరపైకి రాగా.. మరోవైపు మున్నూరు కాపు నేతలు భేటీ అయ్యారు. ఈ సమావేశానికి బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు హాజరవ్వడం గమనార్హం.కాంగ్రెస్ మాజీ ఎంపీ వి.హనుమంతరావు ఇంట్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మున్నూరు కాపు నేతలు సమావేశమయ్యారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. తీర్మానం చేశారు. అటు నామినేటెడ్ పోస్టుల్లోనూ తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కులగణనపై పలు సందేహాలు ఉ న్నాయని.. ప్రతి గ్రామంలో కులగణన వివరాలు ప్రభుత్వం ప్రదర్శించాలని డిమాండ్ చేశారుమున్నూరు కాపుల జనాభాను ప్రభుత్వం తక్కువ చేసి చూపెట్టిందని నేతలు అభిప్రాయపడ్డారు. అందుకు ప్రత్యేకంగా కులం తరుపున సర్వే కమిటీ వేసుకున్నారు. మున్నూరు కాపు కార్పొరేషన్‌ను కో ఆపరేటివ్ సొసైటి లాగా తుతూ మంత్రంగా ఏర్పాటు చేశారని.. పూర్తి స్థాయి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ఛైర్మన్‌ను నియమించాలని నిర్ణయించారు.మున్నూరు కాపు కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కనీసం 20వేల మందికి విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈ సమావేశంలో తీర్మానించారు. కోకాపేటలో గత ప్రభుత్వం 5 ఎకరాల భూమిని మున్నూరు కాపు భవన నిర్మాణం కోసం ఇచ్చింది. అక్కడ భూమి ఉన్న నేపథ్యంలో దాన్ని సమంతరం చేసి భవన నిర్మాణం చేసుకునేందుకు వీలుగా.. నిధులు పెంచాలని నేతలు కోరారు.మున్నూరు కాపు భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. తాజా రాజకీయాలపై చర్చించి.. పార్టీలకు అతీతంగా సంఘటితంగా ముందుకెళ్లాలని నిర్ణయించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు.. మున్నూరు కాపుల ప్రాతినిధ్యం లేకుండా ఏ మంత్రివర్గం లేదని.. కచ్చితంగా మున్నూరు కాపులకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.మున్నూరు కాపులకు కోకాపేట్‌లో ఇచ్చిన ఆత్మగౌరవ భవన నిర్మాణానికి తగిన ప్రాధ్యానత ఇస్తూనే, 10 వేల కోట్ల నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు నేతలు. మున్నూరు కాపు కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది కనీసం 20వేల మందికి విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని తీర్మానించారు. దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న కాచిగూడ మున్నూరు కాపు సంఘ భవనాన్ని తిరిగి ఇవ్వాలని నేతలు డిమాండ్ చేశారు.హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నారు. తమ సత్తా ఏంటో చూపించాలని నేతలందరూ తీర్మానం చేశారు. ఆ సభకు ఛైర్మన్ వీహెచ్, సలహదారుడిగా కేకే వ్యవహరించనున్నట్లు సమాచారం. దీనికితోడు ఉమ్మడి ఏపీలో తమ కమ్యూనిటీకి మంత్రి పదవి ఉండదేని, ఈ ప్రభుత్వంలోనూ అవకాశం ఇవ్వాలని నేతలంతా ప్రభుత్వాన్ని కోరనున్నారు.విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలన్నది నేతల డిమాండ్. ఆపై ఓ తీర్మానం కూడా చేశారు. నామినేటెడ్ పోస్టుల్లోనూ తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నది మరొక డిమాండ్. ప్రత్యేకంగా కులం తరపున సర్వే కమిటీ వేసినట్టు తెలుస్తోంది. మున్నూరు కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ఛైర్మన్‌ను నియమించాలన్నది కొందరు నేతల మాట. తాజా రాజకీయాలపై చర్చించిన వివిధ పార్టీల నేతలు, పార్టీలకు అతీతంగా ముందుకెళ్లాలని నిర్ణయించారు.దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న కాచిగూడ మున్నూరు కాపు సంఘ భవనాన్ని.. ప్రభుత్వం కులానికే తిరిగి ఇవ్వాలని నేతలు డిమాండ్ చేశారు. మున్నూరు కాపు భారీ బహిరంగ సభ నిర్వహణ కోసం మళ్లీ భేటీ కావాలని నేతలు నిర్ణయిం చారు. ఈ భేటీలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెండ్ పైనా చర్చ జరిగింది. కాంగ్రెస్ పార్టీ పునరాలోచన చేసి నిర్ణయం తీసుకుంటే బాగుండేదనే అభిప్రాయం వ్యక్తమైంది. రాజకీయ కుట్రలను ఛేదిస్తూ.. సంఘటితంగాకలిసిపనిచేయాలనినేతలుచర్చించుకున్నారు. మున్నూ రు కాపు నేతల సమావేశం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఓరకంగా ప్రభుత్వానికి హెచ్చరికలు పంపారనే చర్చ జరుగుతోంది. తమ సామాజికవర్గానికి చెందిన వారికి మంత్రి పదవి ఇవ్వాలనే ప్రధాన డిమాండ్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## అశ్వాపురం లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటన..


### దుమ్ముగూడెం ఆనకట్ట, సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ పరిశీలన...

భద్రాద్రి కొత్తగూడెంఅశ్వాపురం మండలం లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్ట్ వద్ద దుమ్ముగూడెం ఆనకట్ట ను ఆయన సందర్శించారు..అక్కడి నుండిబి.జీ కొత్తూరు వద్ద సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ వద్దకు చేరుకుని అక్కడ జరుగుతున్న పనులను పర్యవేక్షించారు.. ఈ సంధర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ బి.జి కొత్తూరు పుంపు హౌస్ , పూసుగూడెం పంప్ హౌస్ మరియు కమలాపురం పంప్ హౌస్ నుండి ముందుగా గోదావరి జలాలను సాగర్ ఆయకట్టు రేపటి వరకు తరలించే విధముగా మోటర్ల ను వదిలామని ఆ తరవాత వైరా రిజర్వాయర్ కి పంపిస్తామని జూన్, జులై వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని అన్ని చెరువులకు ఈ నీరును తరలించి సాగునీటి కి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని పనులు పూర్తి చేస్తామని, పనులు పై ఇంజినీరింగ్ అధికారులతో కలసి మాట్లాడమని.. రాబోయే నాలుగేళ్లలో ఈ సీతారామ ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో నిర్మాణం జరుగుతుందని ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయటం నా చిరకాల కోరిక అని అన్నారు.. ఈ కార్యక్రమంలో తుమ్మల తో పాటు స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు , అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మరియు ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు..

# నో ఫ్లైయింగ్ జోన్ గా తిరుమల

తిరుమల, మార్చి 3, కలియుగ వైకుంఠం శ్రీ శ్రీనివాసుడు వెలసిన తిరుమల క్షేత్రం పవిత్రతను కాపాడేందుకు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు టీటీడీ చైర్మన్ బీ.ఆర్ నాయుడు. చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సమయం నుండి తిరుమల క్షేత్రానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలను చైర్మన్ బీఆర్ నాయుడు తీసుకున్నారు. ఇప్పటికే తిరుమలలో విధులు నిర్వహిస్తున్న అన్యమత ఉద్యోగులను పలువురిని రిలీవ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆలయ పవిత్రతను కాపాడేందుకు నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించాలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు టీటీడీ చైర్మన్ లేఖ రాశారు.ఆగమ శాస్త్రం ప్రకారం తిరుమలపై ఎటువంటి విమానాలు వెళ్లకూడదని పండితులు చెబుతుంటారు. అయినప్పటికీ పలుమార్లు విమానాలు ఆలయం పై చక్కర్లు కొట్టిన ఘటనలు సైతం చోటుచేసుకున్నాయి. తిరుమలకు సమీపంలో రేణిగుంట విమానాశ్రయం ఉన్న నేపథ్యంలో, ఇలాంటి ఘటనలు జరిగే అవకాశాలు ఉంటాయని కూడా స్థానికులు అభిప్రాయ పడే పరిస్థితి. కానీ ఆలయ పవిత్రతను కాపాడేందుకు తిరుమల ఆలయం పై నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించాలని ఎప్పటి నుండో డిమాండ్ వినిపిస్తోంది. ఆలయం పై విమానం ఎగరడం అపచారంగా భక్తులు భావిస్తారు. అందుకే తిరుమలను నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించే దిశగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పవచ్చు.తాజాగా టీటీడీ చైర్మన్ బీ.ఆర్ నాయుడు ఇదే అంశానికి సంబంధించి కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు లేఖ రాశారు. ఆ లేఖలో తిరుమల క్షేత్రాన్ని నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించాలని చైర్మన్ కోరారు. ఆగమశాస్త్రం ఆలయ పవిత్రత, భద్రతతో పాటు భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించాలని ఆయన కోరారు. తక్కువ ఎత్తులో ఎగిరే విమానాలు, ముఖ్యంగా హెలికాప్టర్లు ఇతర వైమానిక కదలికలతో ఆలయం చుట్టూ ఉన్న పవిత్రమైన వాతావరణానికి భంగం కలుగుతుందని చైర్మన్ అభిప్రాయపడ్డారు. తిరుమల యొక్క సాంస్కృతిక ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడటానికి నో ఫ్లయింగ్ జోన్ ప్రకటన ముఖ్యమైన అడుగు అవుతుందని లేఖలో చైర్మన్ పేర్కొన్నారు. అయితే చైర్మన్ లేఖపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. తిరుమలను నో ఫ్లై ఫ్లయింగ్ జోన్ గా ప్రకటిస్తే ఎప్పటినుండో భక్తులు కోరుతున్న డిమాండ్ నెరవేరినట్లని చెప్పవచ్చు.ప్రతి నెలా మొదటి మంగళవారం స్థానికులకు కల్పించే దర్శనంలో భాగంగా స్థానిక దర్శన కోటా టోకెన్లను టీటీడీ జారీ చేయనున్నట్లు టీటీడీ అధికారులు ప్రకటించారు. ఈ మేరకు తిరుపతి స్థానికులకు మహతి ఆడిటోరియంలోని కౌంటర్లలోను, తిరుమల స్థానికులకు బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్లో మొదట వచ్చిన వారికి మొదటి ప్రాతిపదికన ఉదయం 5 గంటల నుండి శ్రీవారి దర్శన టోకెన్లు జారీ చేయనున్నారు. ఈ విషయాన్ని గమనించి తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట మండలాలకు చెందిన స్థానిక భక్తులు ఆధార్ కార్డు చూపించి టోకెన్లు పొందాల్సిందిగా టీటీడీ విజ్ఞప్తి చేసింది. కాగా ఈనెల 4 వ తేదీన స్థానిక భక్తులకు శ్రీవారి దర్శనభాగ్యం కల్పించనున్నారు.

# మార్చిలోనే మండుతున్న ఎండలు



విజయవాడ, మార్చి 3, మార్చి నెలలో ఉష్ణోగ్రతలు మామూలుగానే ఉంటాయి. అటు చలికాలానికి, ఇటు ఎండాకాలానికి మధ్యలో ఉండే నెల కావడంతో పెద్దగా ఉష్ణోగ్రతల నమోదు ఉండదు. కానీ ఈసారి ఫిబ్రవరి నెలలోనే సూర్యుడు సుర్రుమనిపించాడు. ఇప్పుడు మార్చి నెల ప్రారంభమైంది. రోజులు గడిచేకొద్దీ ఉష్ణోగ్రతల పెరుగుదల రికార్డు స్థాయిలో ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ శనివారం కీలక విషయాలు వెల్లడించింది. మార్చి నుంచే సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని స్పష్టం చేసింది. ఏప్రిల్, మే నెలల్లో మరింత ప్రభావం ఉంటుందని, తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందని చావు కబురు హాట్‌గా చెప్పింది.ఈ ఏడాది ఫిబ్రవరి నెల మొదటి నుంచే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మధ్యాహ్నం పూట ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జనం భయపడ్డారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా భానుడు ప్రతాపం చూపించాడు. దీంతో గత రికార్డులన్నీ చెరిగిపోయాయి. 124 ఏళ్లలోనే అత్యధిక వేడి నెలగా ఫిబ్రవరి నిలిచింది. గత నెలలో సగటున 22 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 1901 తర్వాత ఈ స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవ్వడం ఇదే తొలిసారి.ఫిబ్రవరిలోనే అల్లాడిపోయిన జనానికి ఈ మార్చి నెల మొదటి నుంచే మరింత చెమట పట్టనుంది. అక్కడా ఇక్కడా అనే తేడా లేకుండా సుర్రుమనిపించేందుకు సూర్యుడు ప్రిపేర్ అయ్యాడు. ఇకపై 36 నుంచి 38 డిగ్రీల మధ్యే ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ మేరకు ఎల్లో అలర్ట్ కూడా జారీ అయింది. రాత్రి పూట కూడా క్రమేపీ ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. వడగాల్పుల తీవ్రత కూడా అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు.రాయలసీమ ప్రాంతంలో ఇవాళ, రేపు పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు పెరిగే ఛాన్స్ ఉందంటున్నారు అధికారులు. దక్షిణ కోస్తాలోనూ సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఉత్తర కోస్తాలోనూ ఇదే తీరు ఉంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌తోపాటు గోవా, కొంకణ్, మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, బెంగాల్, మధ్యప్రదేశ్, తెలంగాణలో ఉష్ణోగ్రతల తీవ్రత పెరగనుంది. వేడి గాలులు కూడా వీచే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరికలు చేసింది. ఫిబ్రవరిలో వర్షపాతం సాధారణం కంటే 50 శాతం తగ్గింది. దీంతో భూమిలో, గాలిలో తేమ శాతం తగ్గింది. వేడి పెరగడానికి ఇదో కారణమని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పుడే ఎండలు ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలలు తలచుకుని జనం భయపడిపోతున్నారు. వారి భయానికి తగ్గట్టే అధికారులు బ్యాడ్ న్యూస్ చెప్పారు. ఈసారి ఏప్రిల్, మే నెలల్లో ఉష్ణోగ్రతలు 42 నుంచి 46 డిగ్రీలు దాటే అవకాశం ఉందని తెలిపారు. ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి. బయటకు వెళ్లాల్సి వస్తే వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలి. గొడుగు వాడితే మంచిది. మజ్జిగ, కొబ్బరి నీళ్లు అధికంగా తీసుకోవడం మొదలు పెట్టాలి. తేలికపాటి ఆహారం తీసుకోవాలి. మసాలా ఫుడ్‌కు దూరంగా ఉండాలి. తరచూ నీళ్లు తాగడం వంటివి చేస్తుండాలి అని నిపుణులు సూచిస్తున్నారు.

# సూపర్ సిక్స్ సగం మందికి కట్...

## బడ్జెట్ కేటాయింపులపై అనుమానాలు

విజయవాడ, మార్చి 3, (న్యూస్ పల్స్)ఏపీలో ఎన్నికలకు ముందు కూటమి నాయకులు సూపర్ సిక్స్ పథకాలపై విపరీతంగా ప్రచారం చేశారు. ఏపీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తామని వ్యాఖ్యానించారు. కూటమినేతల మాటలు నమ్మిన ప్రజలు తమ ఓట్లు వేసి గెలిపించారు. అప్పటిదాకా అధికారంలో ఉన్న వైసీపీని ప్రతిపక్షంలోకి కూడా పంపించకుండా ఏకపక్ష తీర్పు ఇచ్చారు. 11 స్థానాలకే వైసీపీని పరిమితం చేశారుకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాల అమలు వెంటనే జరిగిపోతుందని ప్రజలు భావించారు. కానీ ఇంతవరకు ఆ దిశగా అడుగులు వేయలేదు. మరోవైపు కేంద్రంలో టిడిపి, జనసేన ఎంపీలు కీలకంగా ఉన్న నేపథ్యంలో ఏపీకి గత బడ్జెట్లో వరాలు కురిసాయి. అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్రం నిధులు కేటాయించింది.. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేట్ పరం కాకుండా ఆగిపోయింది. ఇవి రెండు కూటమి ప్రభుత్వానికి కాస్త ఉపశమనం కలిగించాయి. ఇక ఇటీవలి బడ్జెట్లో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలకు నిధులు కేటాయించింది. నిధుల కేటాయింపును కూటమి ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంది. ప్రజల సంక్షేమమే తనకు పరమావధి అని వ్యాఖ్యానించింది. కానీ కేటాయింపులు లెక్కల విషయంలో మాత్రం కూటమి ప్రభుత్వం సమర్థించుకోలేకపోతోంది. ఇక ఇదే క్రమంలో వైసీపీ నేతలు సోషల్ మీడియాలో కూటమి ప్రభుత్వాన్ని లెక్కలతో విమర్శిస్తున్నారు. అందులో ఒక వీడియో ఆలోచింపజేస్తున్నది.ట్విట్టర్లో పవర్ రేంజర్ ట్రోల్స్ అనే ఐడీలో ఒక వీడియో తెగ సందడి చేస్తోంది.. దానికి " కూటమిని నమ్ముకున్న వాళ్ళ ముఖచిత్రం ఏమిటో" అనే ట్యాగ్ లైన్ ను జత చేశారు. ఆ వీడియోలో ఓ వ్యక్తి ఏపీ ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ ను లెక్కలతో సహా విమర్శిస్తున్నాడు. " ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడికి వెళ్లే విద్యార్థులు 87, 42,000 మంది. ఇందులో 2,42,000 మందిని అనర్హులుగా ప్రకటిస్తే.. 85 లక్షల మందికి అమ్మఒడి ఇవ్వాల్సి ఉంటుంది. వీరందరికీ అమ్మ ఒడికిగానూ ?15000 చొప్పున ప్రతి ఏడాది ?12, 750 కోట్ల పైచిలుకు డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది. వీటి కోసం ప్రభుత్వం ?9,400 కోట్ల బడ్జెట్ మాత్రమే కేటాయించింది. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు ఉన్నారు. వీరందరికీ ఏటా 20వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తే.. ?10,800 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. కానీ ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ ?6,300 కోట్లు.. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోటి 53 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో 23 లక్షల కనెక్షన్లను పక్కనపెట్టినా కోటి 30 లక్షల కనెక్షన్లకు.. వీటికి ప్రభుత్వం ఇచ్చే నగదు ఏటా ?3,500 కోట్లు. కానీ అలాట్ చేసిన బడ్జెట్ ?2,600 కోట్లు. ఇలా కోతలు పెట్టుకుంటూ పోతే.. సూపర్ సిక్స్ పథకాల అమలులో ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటి? జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇలా జరగలేదు కదా?

# సజ్జల మెడపై కత్తి

విజయవాడ, మార్చి 3, సీపీ అధికారంలో ఉండగా ఆధిపత్యాన్ని ప్రదర్శించిన సజ్జల రామకృష్ణారెడ్డిని ఏ క్షణంలోనైనా అరెస్ట్ చేస్తారన్న ప్రచారం జరుగుతుంది. గత ప్రభుత్వ హయాంలో అన్ని శాఖలను ఆయనే పర్యవేక్షిస్తూ ముఖ్యంగా పదేళ్ల పాటు హోం శాఖను తాను వెనకనుంచి నడిపించారని నాడు విపక్షాలు ఆరోపించాయి. ఆయనకు సకల శాఖల మంత్రిగా కూడా పేరు పెట్టారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సజ్జల సంగతి చూస్తామని నాడు టీడీపీ నేతలు బహిరంగంగానే ప్రకటించారు. అయితే అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలవుతున్నా ఇప్పటి వరకూ సజ్జల రామకృష్ణారెడ్డిని అరెస్ట్ చేయకపోవడంపై పార్టీ క్యాడర్ నుంచి టీడీపీ అధినాయకత్వానికి విమర్శలు ఎదురవుతున్నాయి.మిగిలిన నేతలందరూ ఒక ఎత్తు. సజ్జల రామకృష్ణారెడ్డి మరొక ఎత్తు. జగన్ ఆదేశాలను నేరుగా పర్యవేక్షిస్తూ వాటిని అమలు చేయడంలో సజ్జల మాత్రమే ప్రధానంగా వ్యవహరించారని టీడీపీ నేతలు గతంలో ఆరోపణలు చేశారు. మేకతోటి సుచరిత, తానేటి వనిత హోంమంత్రిగా ఉన్న సమయంలో వారి మాట కన్నా సజ్జల రామకృష్ణారెడ్డి ఆదేశాలే హోంశాఖలో చెల్లుబాటు అయ్యేవని చెబుతారు. నాడు టీడీపీ చీఫ్ చంద్రబాబు నుంచి అనేక మంది నేతలు, కార్యకర్తలు జైలు పాలవ్వడానికి, అక్రమ కేసులు ఎదుర్కొనడానికి కారణం సజ్జల అని పసుపు పార్టీ నేతలు తడుముకోకుండా చెబుతారు. అలాంటి సజ్జల రామకృష్ణారెడ్డి విషయంలో ఎందుకు మీన మేషాలు లెక్కిస్తున్నారంటూ టీడీపీ క్యాడర్ సోషల్ మీడియాలో ప్రశ్నిస్తుంది.టీడీపీ అధినేత చంద్రబాబు తో పాటు నారా లోకేశ్, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను నాడు వైసీపీ నేతలు దూషించినప్పటికీ, వారి కుటుంబ సభ్యులపై అసభ్య పదజాలంతో మీడియా సమావేశాలు పెట్టినప్పటికీ, దానికి కారణం వారు కాదని ఆ స్క్రిప్ట్ సజ్జల రామకృష్ణారెడ్డిదేనని టీడీపీ నేతలు బలంగా విశ్వసిస్తున్నారు. స్వతహాగా జర్నలిస్ట్ కావడంతో ఎవరు ఏం మాట్లాడాలో ముందుగానే సజ్జల నిర్ణయించి స్క్రిప్ట్ తయారు చేసి పంపేవారని, దానికి అనుగుణంగా నేతలు మాట్లాడే వారని వైసీపీ నేతలే చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సజ్జల రామకృష్ణారెడ్డిని అలా వదిలేయడం పై టీడీపీ క్యాడర్ గుర్రమంటుంది. ఆయన కుమారుడు సజ్జల భార్గవ్ రెడ్డి వైసీపీ సోషల్ మీడియా వింగ్ కు చీఫ్ గా



వ్యవహరిస్తూ టీడీపీ నేతలపై బురద జల్లిన విషయాన్ని కూడా గుర్తు చేస్తున్నారుదీంతో తర్వాత లక్ష్యం సజ్జల రామకృష్ణారెడ్డి అని ఏపీలో ప్రచారం పెద్దయెత్తున జరుగుతుంది. అనేక కేసుల్లో ఆయన ఇప్పటికే ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. కొన్నింటి విషయంలో తనను అరెస్ట్ చేయవద్దంటూ తాజాగా కూడా సజ్జల రామకృష్ణారెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయినా సరే టీడీపీ నేతలు మాత్రం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, గత ప్రభుత్వ హయాంలో అక్రమాలకు పాల్పడి, తమ పార్టీ క్యాడర్ పై వేధింపులకు పాల్పడిన ఎవరినీ వదలిపెట్టబోమంటూ నేతలు చెబుతుండటంతో సజ్జల రామకృష్ణారెడ్డి మెడపై కత్తి వేలాడుతుందనే చెప్పాలి. ఎప్పుడైనా... ఏ కేసులోనైనా అరెస్ట్ అయ్యే అవకాశాలున్నాయన్నది టీడీపీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం.

# దాడి... రాజకీయాలకు సెలవు...

విశాఖపట్టణం, మార్చి 3, రాజకీయాలు.. ఎప్పుడు, ఎలా మారతాయో.. ఏ నాయకుడు.. ఏ క్షణంలో.. కనుమరుగైపోతాడో చెప్పలేని పరిస్థితి. మొన్నటి వరకు రాజకీయాలను ఏలిన వాళ్లు.. ప్రస్తుతానికి కనుచూపుమేరలో కూడా కనిపించడం లేదు. తెలుగుదేశంలో సీనియర్ నేతగా చక్రం తిప్పిన దాడి వీరభద్రరావు.. ప్రస్తుతం ఇంటికే పరిమితం అయ్యారట. అనకాపల్లిలో మాస్టారుగా పేరు తెచ్చుకున్న దాడి.. మౌనానికి.. స్వయం కృతాపరాధం కారణమని కొందరంటుంటే.. కనీసం కుమారుడికి కూడా దారి చూపించలేక పోయారని మరికొందరు చెప్పుకుంటున్నారు. దాడి వీరభద్రరావు.. ఉమ్మడి విశాఖ జిల్లాలో పేరు తెచ్చుకున్న నేత. అనకాపల్లి అనగానే టక్కున వీరభద్రరావు పేరు గుర్తొచ్చేంది. రెండు దశాబ్దాలకు పైగా ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఆరేళ్లు ఎమ్మెల్సీగా, మండలి ప్రతిపక్ష నేతగా పనిచేసిన దాడి.. రాజకీయాలకు దూరమైపోయారు. ఎంతో మందికి పాఠాలు చెప్పి జీవితాన్ని ఇచ్చిన ఆయన.. రాజకీయాల్లో వేసిన తప్పటడుగులు వల్లే.. ఈ పరిస్థితి వచ్చిందని రాజకీయ పండితులు చెబుతున్నారు.అనకాపల్లిలో మాస్టారు అంటే తెలియని వాళ్లు ఉండరు. ఔఖీ.. తెలుగుదేశం పార్టీని స్థాపించిన తర్వాత 1985లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై.. అందరితోనూ గౌరవంగా మాస్టారని పిలిపించుకున్నారు దాడి వీరభద్రరావు. 1985 నుంచి వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి.. మంత్రి అయ్యారు. 2004 వరకూ ఓ వెలుగు వెలిగారు. ఎమ్మెల్యే, మంత్రిగా కీలక పదవులు నిర్వహించారు. 2006 నుంచి 2012 వరకూ శాసనమండలిలో ఎమ్మెల్సీగా.. క్యాబినెట్ ర్యాంకు కలిగిన ప్రతిపక్ష నేతగా వీరభద్రరావు పనిచేశారు.అక్కడ వరకూ దాడి రాజకీయ ప్రయాణం సజావుగానే కొనసాగినా.. ఎక్కడో చోట తప్పటడుగు తప్పదన్నట్లుగా ఆయన పొలిటికల్ కెరీర్ ప్రశ్నార్థకంగా మారింది. మొదటిసారి ఎమ్మెల్సీగా ఎన్నికై.. పదవీకాలం పూర్తైన తర్వాత.. రెండోసారి ఎమ్మెల్సీగా చేయలేదనే కోపంతో.. రాజకీయ జీవితాన్ని ఇచ్చిన తెలుగుదేశం పార్టీతో విభేదించి.. బయటకు వచ్చేశారు. ఆనాడు జైలులో ఉన్న జగన్‌ను నేరుగా కలసి.. వైసీపీ కండువా కప్పుకున్నారు. అదే.. దాడి జీవితాన్ని పూర్తిగా మార్చిందనే వాదనలు ఉన్నాయి.టీడీపీ నుంచి వైసీపీ గూటికి వచ్చిన దాడి వీరభద్రరావు.. 2014 ఎన్నికల్లో తన కుమారుడు దాడి రత్నాకర్‌కు.. విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుంచి సీటు తెచ్చుకుని ఎన్నికల్లో పోటీ చేయించారు. నిజానికి పొలిటికల్ కెరీర్ అంతా అనకాపల్లిలోనే జరగటంతో.. ఆ కుటుంబాన్ని విశాఖ పశ్చిమ ప్రజలు ఆహ్వానించలేకపోయారు. కొత్త నియోజకవర్గం కావటం, స్థానిక నేతలతో ఎలాంటి పరిచయాలు లేకపోవటంతో దాడి రత్నాకర్‌కు ఓటమి తప్పలేదు.ఊహించని విధంగా ఓటమి ఎదురుకావటంతో ఆయన కాస్త డిప్రెషన్‌కు లోనయ్యారట. పరిపక్వత చెందిన నేతగా.. హుందాగా వ్యవహరించే దాడి వీరభద్రరావు పూర్తిస్థాయిలో వైసీపీలోనే కంటిన్యూ అయ్యింటే.. బాగుండేదని ఆయనకు కాకపోయినా.. ఆయన వారసులకు లైన్ క్లియర్ అయ్యేదనే వాదన ఉంది. 2014 ఎన్నికల్లో వైసీపీ ఓటమి చెందటం.. పోటీ చేసిన చోట కొడుకు రత్నాకర్ ఓటమి చెందడంతో నిలకడలేని రాజకీయ నేతగా. ఆయన ఫ్యాన్ పార్టీకి గుడ్‌బై చెప్పేశారు.2019 ఎన్నికల నాటి వరకూ.. ఏ పార్టీలోనూ జాయిన్ కాకుండా.. సైలెంట్‌గా ఉన్న దాడి వీరభద్రరావు..వైసీపీ వేవ్ చూసి.. ఆ పార్టీ కచ్చితంగా అధికారం చేపడుతుందనే ఆలోచనతో మళ్లీ వైసీపీలోనే జాయిన్ అయ్యారట. 2019 ఎన్నికల్లో వీరభద్రరావు కుటుంబానికి.. వైసీపీ అధిష్టానం సీటు ఇవ్వలేదు. అంతేకాకుండా.. ఫ్యాన్ పార్టీ అధికారంలో ఉన్న ఐదేళ్లూ దాడి కుటుంబానికి ఎలాంటి నామినేటెడ్ పదవులు కూడా కేటాయించలేదు. దీంతో.. జగన్‌పై తీవ్రఆగ్రహం, అసంతృప్తి వ్యక్తం చేసిన దాడి వీరభద్రరావు వైసీపీకి రాజీనామా చేసి.. 2024 ఎన్నికలకు ముందు మళ్లీ టీడీపీ గూటికి చేరారుమరోసారి తెలుగుదేశం గూటికి చేరిన దాడి వీరభద్రరావు.. తన కుమారుడు రత్నాకర్‌కు అనకాపల్లి సీటు ఇవ్వాలని పట్టుబట్టారట. అయితే ఏపీలో రాజకీయపార్టీలు కూటమిగా ఏర్పడటం.. వారికి కొన్ని సీట్లు కేటాయింటం వల్ల దాడి వీరభద్రరావు ఆశించిన విధంగా రత్నాకర్‌కు సీటు దక్కలేదు. అయినా.. పరిస్థితులను అర్థం చేసుకున్న దాడి వీరభద్రరావు..2004 నుంచి తనకు రాజకీయ ప్రత్యర్థిగా ఉన్న కొణతాల రామకృష్ణకు ఎన్నికలలో సపోర్ట్ చేసి.. అనంతరం సైలెంట్ అయిపోయారట. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఎన్నో నామినేటెడ్ పదవులను మూడు పార్టీల్లోని నాయకులకు ఇస్తూ వచ్చినా.. ఆ జాబితాలో దాడి వీరభద్రరావు కానీ.. ఆయన కుమారుడు రత్నాకర్ పేరు గానీ లేదు. దీంతో ఆయన మరోసారి అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారనే టాక్ నడుస్తోంది.ఎమ్మెల్సీగా పదవీకాలం ముగిసిన తర్వాత వైసీపీలో జాయిన్ కావటం..రాజకీయంగా నిలకడ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని రాజకీయ నిపుణులు చెబుతున్నారు. అందుకే దాడి వీరభద్రరావు, రత్నాకర్‌కు ఎలాంటి పదవులూ దక్కటం లేదనే చర్చ సాగుతోంది. మరోవైపు.. దాడి వీరభద్రరావు టీడీపీకి రాజీనామా చేసిన తర్వాత కొడుకు రత్నాకర్‌కు వైసీపీ నుంచి విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో సీటు కేటాయించారు.అప్పటివరకూ దాడి వీరభద్రరావుకు కంచుకోటగా ఉన్న అనకాపల్లి స్థానంలో టీడీపీ నుంచి పీలా గోవింద్‌కు అవకాశం లభించింది. 2019 ఎన్నికల్లో మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్, 2024 ఎన్నికల్లో కొణతాల రామకృష్ణ వరుసగా గెలుస్తూ వచ్చారు. 2024 ఎన్నికల్లో అనకాపల్లి సీటును కూటమి కోసం వదులుకున్న పీలా గోవింద్‌కు.. కీలకమైన నామినేటెడ్ పదవి ఇవ్వడమే కాకుండా.. 2029 ఎన్నికల్లో అనకాపల్లి నుంచి పార్టీ టికెట్ ఇస్తామని హామీ కూడా దక్కినట్లు టాక్ నడుస్తోంది. దీంతో ఆ నియోజకవర్గంలో వీరభద్రరావుకు చెక్ పడిందనే చర్చ సాగుతోంది.గవర సామాజిక వర్గానికి చెందిన దాడి వీరభద్రరావు? తనకు రాజకీయ జీవితాన్ని ఇచ్చిన టీడీపీని వీడి.. వైసీపీలోకి.. మళ్లీ ఆ పార్టీ నుంచి ఫ్యాన్ పార్టీకి మారటం వల్లే రాజకీయంగా నష్టం జరిగిందనే టాక్ నడుస్తోంది. ఇందువల్లే ఆయనకు నామినేటెడ్ పోస్టు కూడా రాలేదనే పొలిటికల్ వర్గాల్లో టాక్ ఉంది. అదే సామాజికవర్గానికి చెందిన పీలా గోవింద్‌కు.. నామినేటెడ్ పదవితో పాటు 2029 ఎన్నికల్లో సీటు కూడా ఇస్తామని హామీ ఇచ్చారంటే.. దాడి రాజకీయజీవితానికి ఇక స్వస్తేననే వార్తలు గుప్పుమంటున్నాయిఒకప్పుడు సొంత క్యాడర్‌లో అనకాపల్లి రాజకీయాలను చక్రం తిప్పిన.. దాడి వీరభద్రరావు.. సొంత అనుచరగణాన్ని కూడా కోల్పోవలసి వచ్చిందని వార్తలు వినిస్తున్నాయి. దీంతో ఏం చేయాలో తెలియని స్థితిలో ఉన్న దాడి కుటుంబంలో.. ఆయన కుమారుడు రత్నాకర్.. అనకాపల్లి పార్లమెంటు సభ్యుడిగా గెలిచిన సీఎం రమేష్ వెంట తిరుగుతున్నారనే చర్చ సాగుతోంది.

# బెంగళూరు కేంద్రంగా వైసీపీ పాలిటిక్స్

విజయవాడ, మార్చి 3, ఆంధ్రప్రదేశ్ లో వైసీపీలో చేరికలకు అంతా సిద్ధమయినట్లు తెలిసింది. సీనియర్ నేతలు ఎక్కువ మంది వైసీపీ వైపు చూస్తున్నారు. ప్రధానంగా జగన్ కూడా తన కుటుంబ సభ్యులు రాజకీయంగా దూరం కావడంతో వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితులుగా భావించే వారిని పార్టీలోకి తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది. అది ప్రజల్లో మంచి సంకేతాలను పంపుతుందని, తనకు నైతికంగా బలం పెరుగుతుందని విశ్వసిస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి పార్లమెంటు నియోజకవర్గాల సంఖ్య పెరగకపోయినప్పటికీ శాసనసభ స్థానాలు యాభై వరకూ పెరుగుతుండటంతో సీనియర్ నేతల అవసరాన్ని గుర్తించి వారిని పార్టీలోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో కీలక సామాజికవర్గానికి చెందిన నేతలతో జగన్ టచ్ లోకి వెళ్లినట్లు చెబుతున్నారు. కొందరు నేతలు నేరుగా బెంగళూరుకు వెళ్లి కలిసి వస్తున్నట్లు చెబుతున్నారు. పార్టీలో చేరితే ఖచ్చితంగా అధికారంలోకి రాగానే తగిన ప్రాధాన్యత ఉంటుందని ఈ సందర్భంగా జగన్ హామీ ఇస్తున్నట్లు సమాచారం. కొందరు సీనియర్ నేతలు రాజకీయాల పట్ల ఆసక్తి చూపకపోయినా, వారి వారసులను పార్టీలోకి తీసుకు వస్తే కొంత వరకూ ఫలితం ఉంటుందని అంచనాలు వేసుకుంటున్నారు. నియోజకవర్గాల వారీగా ఆయన బెంగళూరులోనే రివ్యూ చేసుకుంటూ ఆ నియోజకవర్గాల్లో బలమైన నేతలను పార్టీలోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ లో వైఎస్ కు సన్నిహితులుగా ఉన్న వారు ప్రస్తుతం ఆ పార్టీలోనే ఉన్నా వారు సంతృప్తికరంగా లేరు. ఇది గమనించిన వైఎస్ జగన్ తూర్పు గోదావరి జిల్లాలోని ఒక మాజీ కేంద్ర మంత్రిని సంప్రదించినట్లు సమాచారం. సామాజికవర్గంతో పాటు క్లీన్ ఇమేజ్ ఉన్న ఆ నేతను పార్టీలో చేర్చుకుంటే అతి పెద్దదైన తూర్పు గోదావరి జిల్లాలో పార్టీ మరింత బలపడే అవకాశముందని భావిస్తున్నారు. ఆయన కూడా తనకు ఎంపీ టిక్కెట్ కావాలని కోరగా, అందుకు జగన్ ఓకే చెప్పినట్లు తెలిసింది. ఇప్పటికే పార్టీలో చేరిన సాకే శైలజానాథ్ ద్వారా మరికొందరు కీలక నేతలను పార్టీలో చేరేలా రాయబారం నడుపుతున్నట్లు సమాచారం అందుతుంది. బెంగళూరు నుంచే అంతా రెడీ చేసుకున్న తర్వాత ఫైన్ డే వారికి కండువా కప్పేయాలని జగన్ ఆలోచనగా ఉందంటున్నారు. ఇక ఇదే సమయంలో కాంగ్రెస్ నేతలను తీసుకురాగలిగితే తనను టార్గెట్ చేసిన సోదరి వైఎస్ షర్మిలకు కూడా చెక్ పెట్టవచ్చని జగన్ వ్యూహంగా ఉంది. కాంగ్రెస్ ఓటు బ్యాంకు ఇప్పటికే వైసీపీవైపు రావడంతో పాటు ఆ పార్టీ గత మూడు ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రాకపోవడం వంటి అంశాలను ప్రస్తావిస్తూ తన పార్టీకి మొన్నటి ఎన్నికల్లో నలభై శాతం ఓట్లు వచ్చిన విషయాన్ని కూడా ప్రస్తావిస్తున్నట్లు తెలిసింది.

# రెండు వారాలు నేలపై నిద్రిస్తే మీ శరీరంలో కలిగే అద్భుత మార్పులు ఇవే!



మీరు ఎప్పుడైనా నేలపై పడుకోవాలని ఆలోచించారా? వెన్ను నొప్పి లేదా అసౌకర్యంతో బాధపడుతున్నారా? మీ నిద్రను మెరుగుపరచుకోవడానికి ఒక సహజమైన మార్గం కోసం వెతుకుతున్నారా? ఇదిగో దీనికి చక్కటి పరిష్కారం. నేలపై నిద్రించడం వల్ల ఆనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఇది అనేది శతాబ్దాలుగా అనేక సంస్కృతులలో ఆచరించబడుతున్న ఒక పద్ధతి. ఇది మీ శరీరం , మీ నిద్ర నాణ్యత రెండింటికీ అనేక ప్రయోజనాలను అందిస్తుందని నమ్ముతారు. నేలపై నిద్ర వెనుక ఉన్న కారణం: మనం మృదువైన పరుపులపై పడుకోవడానికి అలవాటు పడ్డాం, కానీ నేలపై పడుకోవడం మన శరీరానికి మరింత సహజమైన, ఆరోగ్యకరమైన స్థితి అని నిపుణులు చెబుతున్నారు.. నేలపై పడుకోవడం వల్ల వెన్నెముక సరైన అమరికలో ఉంటుంది, శరీరం బరువు సమానంగా పంపిణీ అవుతుంది మరియు శరీరం యొక్క సహజ వంపులు మద్దతు పొందుతాయి. ఇది మంచి భంగిమకు, వెన్ను నొప్పి నుండి ఉపశమనానికి మరియు మొత్తం శ్రేయస్సు మెరుగుదలకు దారితీస్తుందని నమ్ముతారుమొదటి వారం ప్రారంభ మార్పులు: మొదటిసారి నేలపై పడుకోవడం కొంచెం సవాలుగా అనిపించవచ్చు. శరీరం మృదువైన పరుపుకు అలవాటు పడి ఉంటుంది కాబట్టి, నేల యొక్క దృఢత్వానికి సర్దుబాటు చేయడానికి కొంత సమయం పట్టవచ్చు. మొదటి కొన్ని రాత్రులు మీకు కొంచెం అసౌకర్యంగా అనిపించవచ్చు లేదా కండరాలు కొంచెం నొప్పిగా ఉండవచ్చు. ఇది సాధారణం, మీ శరీరం కొత్త నిద్ర ఉపరితలానికి అలవాటు పడుతోంది. అయితే, మొదటి వారం గడిచేకొద్దీ, మీరు కొన్ని సానుకూల మార్పులను గమనించడం ప్రారంభిస్తారు. చాలామంది మొదట గమనించేది వారి వెన్ను నొప్పిలో తగ్గుదల. నేలపై పడుకోవడం వెన్నెముకను సరైన స్థితిలో ఉంచడానికి సహాయపడుతుంది, ఇది వెన్నుపై ఒత్తిడిని తగ్గిస్తుంది , నొప్పిని తగ్గిస్తుంది. మీరు ఉదయం మరింత రిఫ్రెష్‌గా,దృఢంగా మేల్కొంటున్నట్లు కూడా గమనించవచ్చు. రెండవ వారానికి, మీ శరీరం నేలపై నిద్రించడానికి బాగా అలవాటుపడుతుంది. ప్రారంభ అసౌకర్యం చాలావరకు తగ్గిపోతుంది . మీరు నేలపై పడుకోవడం యొక్క పూర్తి ప్రయోజనాలను అనుభవించడం ప్రారంభిస్తారు. వెన్ను నొప్పిలో మరింత మెరుగుదల కనిపిస్తుంది. మీ భంగిమ కూడా మెరుగుపడటం గమనించవచ్చు. నేలపై నిద్ర భంగిమ కండరాలను బలపరుస్తుంది. ఇది నిటారుగా నిలబడటానికి, కూర్చోవడానికి సహాయపడుతుంది. చాలా మంది నేలపై పడుకోవడం వల్ల వారి నిద్ర నాణ్యత మెరుగుపడుతుందని నివేదిస్తున్నారు. ఇది మరింత లోతైన, విశ్రాంతి నిద్రకు దారితీస్తుంది, ఎందుకంటే శరీరం మరింత స్థిరంగా ఉంటుంది. మృదువైన పరుపులలో ఉండే కదలికలు తగ్గుతాయి. మంచి నిద్ర అంటే రోజంతా ఎక్కువ శక్తి, మెరుగైన మానసిక స్థితి. కొంతమంది వారి జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుందని వెల్లడైది. నేలపై పడుకోవడం శరీరంలోని నాడీ వ్యవస్థను శాంతపరచడానికి సహాయపడుతుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. వెన్ను, కీళ్ల సమస్యలు ఉంటే: నేలపై నిద్రించడం చాలా మందికి ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, ఇది అందరికీ సరిపోకపోవచ్చు. మీకు ఇప్పటికే ఆరోగ్య సమస్యలు ఉంటే, ముఖ్యంగా వెన్ను లేదా కీళ్ల సమస్యలు ఉంటే, నేలపై నిద్రించడం ప్రారంభించే ముందు మీ వైద్యుడితో మాట్లాడటం ముఖ్యం. చల్లని వాతావరణంలో నేలపై పడుకోవడం కొంతమందికి అసౌకర్యంగా ఉండవచ్చు, కాబట్టి తగినంత వెచ్చగా ఉండేలా చూసుకోవాలి. నేలపై పడుకోవడం చాలా కష్టంగా అనిపిస్తే, సన్నని చాప లేదా దుప్పటిని ఉపయోగించి ప్రారంభించవచ్చు . క్రమంగా మందాన్ని తగ్గించవచ్చు.

# రోజూ గుప్పెడు ఇవి తింటే చాలు.. 17 రకాల క్యాన్సర్ల నుంచి రక్షణ!

జీవిత ప్రయాణంలో ప్రతి మలుపులోనూ ఎన్నో ప్రశ్నలు మనల్ని వెంటాడుతుంటాయి. కానీ, మన ఆరోగ్యం విషయానికి వస్తే, సమాధానం మన ప్లేట్‌లోనే దాగి ఉంది! మనం తినే ప్రతి ముద్ద, మన కణాల నిర్మాణానికి పునాది వేస్తుంది. అది ఆరోగ్యాన్ని పెంచే అమృతమా, లేక వ్యాధులను ఆహ్వానించే విషమా అనేది మన చేతుల్లోనే ఉంది. శరీరానికి నిజమైన సూపర్ ఫుడ్స్ నేటి వేగవంతమైన జీవనశైలిలో, ప్రాసెస్ చేసిన ఆహారాలు, ఎర్ర మాంసాలు , చక్కెర పానీయాలు మన దైనందిన జీవితంలో భాగమైపోయాయి. ఇవి రుచికి బాగుండొచ్చు కానీ, వీటి ప్రభావం మాత్రం భయంకరమైనది. ఈ ఆహారపు అలవాట్లు కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే నిరాశ చెందాల్సిన అవసరం లేదు. ప్రకృతి మనకు అద్భుతమైన రక్షణ కవచాన్ని కూడా ఇచ్చింది. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు , ఆరోగ్యకరమైన కొవ్వులు వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారాలు యాంటీఆక్సిడెంట్లను , కణాలను దెబ్బతినకుండా రక్షించే సమ్మేళనాలను అందిస్తాయి. ఇవి మన శరీరానికి నిజమైన సూపర్ హీరోలు! “ప్రతి భోజనం ఆరోగ్యం , హాని మధ్య ఒక ఎంపిక” అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆరోగ్యకరమైన ఆహారంతో సహా జీవనశైలి మార్పుల ద్వారా 30-50% క్యాన్సర్ కేసులను నివారించవచ్చని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం సమాజాన్ని పట్టిపీడిస్తున్న వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటి. డ్రై ఫ్రూట్స్ వివిధ రకాల క్యాన్సర్లను నివారించడంలో సహాయపడతాయని కనుగొన్నారు. డ్రై ఫ్రూట్స్... చిన్నవిగా కనిపించే ఈ ఆహార పదార్థాలు, మన ఆరోగ్యానికి చేసే మేలు మాత్రం అపారం! జీవితకాలం పెంపు : “70 సంవత్సరాలు , అంతకంటే ఎక్కువ వయస్సు గల వారిపై జరిపిన అధ్యయనంలో ఆసక్తి విషయాలు వెలుగులోకి వచ్చాయి. రోజువారీ నట్స్ వినియోగం ఆరోగ్యకరమైన జీవితకాలంతో సంబంధం కలిగి ఉందని కనుకొన్నారు. ఈ అధ్యయనంలో 9,916 మంది పాల్గొన్నారు. వారిలో సాధారణ తీసుకోవడం లేనిది, అరుదుగా, వారానికి లేదా రోజువారీగా వర్గీకరించారు. వారానికి మూడు లేదా అంతకంటే ఎక్కువ సేర్విన్గ్స్ నట్స్ తీసుకోవడం వల్ల అఎఆ మరణాలు, క్యాన్సర్ మరణాలతో పాటు అన్ని కారణాల మరణాల ప్రమాదాన్ని తగ్గించవచ్చని పరిశోధకులు గట్టిగా చెబుతున్నారు.17 రకాల క్యాన్సర్ల ప్రమాద ముప్పును రక్షణ: ప్రతిరోజూ గుప్పెడు డ్రై ఫ్రూట్స్ తినడం వలన రొమ్ము, పెద్దప్రేగు , క్లోమ క్యాన్సర్‌లతో సహా ఏకంగా 17 రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు , ఖనిజాలు పుష్కలంగా ఉన్న బాదం, వాల్‌నట్స్, పిస్తా వంటి డ్రై ఫ్రూట్స్ ఆక్సీకరణ ఒత్తిడి , మంటను తగ్గిస్తాయి. ఈ ఆక్సీకరణ ఒత్తిడి , మంటలే క్యాన్సర్ అభివృద్ధికి ప్రధాన కారకాలు. ” వాల్‌నట్స్‌లో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, పాలీఫెనోల్‌లు ఉన్నాయి, ఇవి కణితి పెరుగుదలను నిరోధిస్తాయి. బాదం , ఎండుద్రాక్ష ఫైబర్ అధికంగా ఉంటాయి, ఇది ప్రేగు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది . పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మీ ఆహారంలో డ్రై ఫ్రూట్స్ మిశ్రమాన్ని చేర్చడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా క్యాన్సర్‌కు వ్యతిరేకంగా సహజమైన, పోషక-నిండిన రక్షణగా కూడా పనిచేస్తుంది. కనుక మీ ఆహారపు అలవాట్లు అంతంత మాత్రంగా ఉన్నా, డ్రై ఫ్రూట్స్ మాత్రం మీ ఆరోగ్యానికి ఒక వరంలా పనిచేస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. కాబట్టి ఇప్పుడే మీ ఆహారపు అలవాట్లను మార్చుకోండి, డ్రై ఫ్రూట్స్‌ను మీ డైట్‌లో చేర్చుకోండి . ఆరోగ్యకరమైన, క్యాన్సర్ లేని జీవితాన్ని మీ సొంతం చేసుకోండి!



# ఊబకాయం ఎందుకు వస్తుంది? తగ్గటానికి ఏం చెయ్యాలి? తెలుసుకోండి!

ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు ఊబకాయంతో బాధపడుతున్నారు. ఊబకాయం కారణంగా చాలామంది చిన్న వయసులోనే అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. ఊబకాయంతో పాటు వచ్చే సమస్యలతో కొంతమంది చిన్న వయసులోనే ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. అయితే అసలు ఊబకాయం రావడానికి కారణాలు ఏమిటి? ఎందువల్ల ఊబకాయం వస్తుంది? అన్నది ప్రస్తుతం తెలుసుకుందాం. ఊబకాయం ఇందుకే ప్రస్తుతం ఇళ్లల్లో వండుకునే వారి సంఖ్య బాగా తగ్గుతుంది. సమయానికి కడుపు నింపుకోవడం కోసం బయట దొరికే ఇన్స్టెంట్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్ తింటున్నారు. చాలామంది అయితే ఆహారంలో వాడే హానికరమైన మసాలాలు, నూనెల కారణంగా మన శరీరానికి అవసరానికి మించిన క్యాలరీలు అందడం వల్ల కొవ్వు పెరిగిపోతుంది. ఇక ఈ పేరుకుపోయిన కొవ్వును కరిగించడం కోసం కనీసం వ్యాయామమైనా చేయాలి. నిద్రలేమితో ఊబకాయం సమస్య ఉరుకుల పరుగుల జీవితంలో వ్యాయామానికి కూడా సమయం లేకుండా చాలామంది ఇబ్బంది పడుతున్నారు. శరీర భాగాలు ప్రతిరోజూ కదిలించకపోతే వ్యాయామం చెయ్యకపోతే కచ్చితంగా ఉబకాయ బాధితులుగా మారతారని చెబుతున్నారు. అంతేకాదు శరీరానికి సరిపడా నిద్ర లేకపోయినా ఊబకాయం సమస్య వస్తుందని చెబుతున్నారు. ఒత్తిడితోనూ ఆందోళనతోను ఊబకాయ బాధితులుగా మారతారని హెచ్చరిస్తున్నారు. ఊబకాయ బాధితులు కావొద్దంటే ఇలా చెయ్యండి ఊబకాయ బాధితులుగా మారకుండా ఉండాలి అంటే ముఖ్యంగా ఈ విషయాలపైన శ్రద్ధ వహించాలి. తీసుకునే ఆహారం పట్ల అవగాహన ఉండాలి. ప్రతిరోజు మనం ఏం తింటున్నాం? ఏం తినకూడదు? అనే విషయాలు తెలుసుకోవాలి. ఆకుకూరలు, కూరగాయలతో పాటు పోషకాహారాన్ని ఎంచుకొని తినాలి. ఇక వ్యాయామం చేయడం ద్వారా బరువు తగ్గి శరీరం ఆరోగ్యంగా ఉంటుంది ఈ అలవాట్లతో ఊబకాయానికి చెక్ రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ప్రతిరోజు నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందే భోజనాన్ని పూర్తిచేయాలి. రాత్రి వేళల్లో ఫోన్ వాడకం తగ్గించి 7 , 8 గంటల పాటు నిద్రపోయేలా చూసుకోవాలి. ఒత్తిడి తగ్గించుకోవడానికి ప్రశాంతంగా ఉండడానికి ధ్యానం, యోగ వంటివి చేయాలి. ఇలా చేస్తే ఊబకాయం సమస్య నుండి కాస్త ఉపశమనం లభిస్తుంది. ఊబకాయ సమస్యను అధిగమించాలి అనుకునేవారు ఎందుకు బరువు పెరుగుతున్నామనేది తెలుసుకోవాలి. తదనుగుణంగా బరువు తగ్గే మార్గం చూడాలి.



# ఆరోగ్య సంజీవిని.. రోజూ ఉదయాన్నే ఈ ఆకులు ఐదు తింటే సర్వరోగాలు మాయం..!

ప్రకృతి మనకు అందించిన గొప్ప వరాలలో వేప ఒకటి. వేప చెట్టులోని ప్రతి భాగం – ఆకులు, పువ్వులు, బెరడు, విత్తనాలు – ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. ముఖ్యంగా వేప ఆకులను ఆయుర్వేదంలో వేల సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారు. నేటి ఆధునిక కాలంలో కూడా, వేప ఆకుల ప్రాముఖ్యత ఏ మాత్రం తగ్గలేదు. ఉదయాన్నే ఖాళీ కడుపుతో 5 వేప ఆకులను నమలడం వల్ల అనేక అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. పురాతన కాలం నుండి ఆరోగ్య సంజీవని: వేప చెట్టును “అరిష్ట” అని కూడా పిలుస్తారు, దీని అర్థం సంస్కృతంలో “సమస్త రోగాలను నివారించేది”. పురాతన కాలం నుండి, వేప ఆకులను ఆయుర్వేద వైద్యంలో విరివిగా ఉపయోగిస్తున్నారు. చర్మ సమస్యల నుండి జీర్ణ సంబంధిత వ్యాధుల వరకు, వేప అనేక రకాల అనారోగ్యాలను నయం చేయడంలో సహాయపడుతుంది.ఖాళీ కడుపుతో వేప ఆకుల ప్రత్యేకత ఉదయాన్నే ఖాళీ కడుపుతో వేప ఆకులను తినడం వల్ల కలిగే ప్రయోజనాలు మరింత ఎక్కువ. ఎందుకంటే, రాత్రంతా ఉపవాసం ఉన్న తర్వాత, మన శరీరం పోషకాలను గ్రహించడానికి సిద్ధంగా ఉంటుంది. వేప ఆకుల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, యాంటీబ్యాక్టీరియల్, యాంటీవైరల్ గుణాలు నేరుగా శరీరానికి అందుతాయి. మధుమేహం నియంత్రణ: వేప ఆకుల్లోని యాంటీ-డయాబెటిక్ లక్షణాలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. ఖాళీ కడుపుతో వేప ఆకులను తినడం వల్ల ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రేరేపించి, గ్లూకోజ్ స్థాయిలను తగ్గించవచ్చు. వేప ఆకుల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, ఇమ్యునోమోడ్యులేటరీ లక్షణాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇవి శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి, అంటువ్యాధులు, ఇతర వ్యాధుల నుండి రక్షిస్తాయి. 5 చర్మ సౌందర్యం: వేప ఆకులు చర్మ సంబంధిత సమస్యలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. మొటిమలు, మచ్చలు, తామర, సోరియాసిస్ వంటి చర్మ వ్యాధులను నయం చేయడంలో సహాయపడతాయి. వేప ఆకుల్లోని యాంటీబ్యాక్టీరియల్ గుణాలు చర్మంపై ఉండే బ్యాక్టీరియాను నాశనం చేసి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఖాళీ కడుపుతో వేప ఆకులను తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మలబద్ధకం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. వేప ఆకులు ప్రేగులలోని హానికరమైన బ్యాక్టీరియాను నాశనం చేసి, జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తాయి’ రక్త శుద్ధి: వేప ఆకులు రక్తాన్ని శుద్ధి చేయడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఇవి శరీరంలోని విషపదార్థాలను తొలగించి, రక్తాన్ని శుభ్రపరుస్తాయి. తద్వారా, అనేక వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చు. వేప ఆకులను నమలడం వల్ల నోటి దుర్వాసన తగ్గుతుంది, చిగుళ్ళు బలపడతాయి. వేప పుల్లలతో పళ్ళు తోముకోవడం వల్ల దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి. వేప ఆకులను ఎలా ఉపయోగించాలి?: ఉదయాన్నే ఖాళీ కడుపుతో 5 తాజా వేప ఆకులను బాగా కడిగి నమిలి తినండి. చేదుగా అనిపిస్తే, కొద్దిగా నీరు త్రాగవచ్చు. మీరు వేప ఆకుల రసాన్ని కూడా తీసుకోవచ్చు. అయితే గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, చిన్న పిల్లలు వేప ఆకులను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. అధిక మోతాదులో వేప ఆకులను తీసుకోవడం వల్ల కడుపు నొప్పి, వికారం వంటి దుష్ప్రభావాలు కలిగే అవకాశం ఉంది.





# సినిమా



## మెగాస్టార్ బర్త్ డేకి దిగిపోతారా?



మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటిస్తోన్న 'విశ్వంభర' సంక్రాంతి కానుకగా రిలీజ్ చేయాలనుకున్న సంగతి తెలిసిందే. కానీ తనయుడు రామ్ చరణ్ నటించిన 'గేమ్ ఛేంజర్' కూడా రిలీజ్ కి ఉండటంతో 'విశ్వంభర' వాయిదా వేసుకున్నారు. దీంతో పనులు కూడా నెమ్మదించాయి. వాయిదా పడిన నాటి నుంచి పనులన్నీ మందగించాయి. అన్ని నెమ్మదిగా జరుగుతున్నాయి. ఇప్పటి వరకూ ఓ రెండు పాటలు మినహా షూట్ అంతా పూర్తయింది. ఈ నేపథ్యంలో కొన్ని రోజులుగా 'విశ్వంభర' రిలీజ్ ఎప్పుడు? ఉంటుంది అన్న దానిపై ఆసక్తి నెలకొంది. మార్చి లేదా వేసవి సెలవులు సందర్భంగా రిలీజ్ అవుతుందని ప్రచారం జరుగుతోంది. కానీ సినిమా వేసవిలో రిలీజ్ కాదని తెలుస్తోంది. చిత్రాన్ని ఆగస్టుకి వాయిదా వేసినట్లు సమాచారం. ఆగస్టులో కూడా మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా ఆగస్టు 22న రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. ఆ రోజున రిలీజ్ చేస్తే మెగా అభిమానులకు కూడా ఓ ట్రీట్ లా ఉంటుందని చిరంజీవి అండ్ కో ఇలా ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో చిరంజీవి నటించిన చాలా సినిమాలు ఆయన పుట్టిన రోజు సందర్భంగా రిలీజ్ అయిన సందర్భాలున్నాయి. ఈ నేపథ్యంలో 'విశ్వంభర' విషయంలో అదే సెంటిమెంట్ ఫాలో అవ్వడానికి డిసైడ్ అయినట్లు వినిపిస్తుంది. మరి ఈ ప్రచారంలో నిజమెంతో తెలియాలి. చిరంజీవి బర్త్ డే అంటే ఆ రోజున రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఎత్తున సెలబ్రేషన్లు ఉంటాయి. పలుచోట్ల రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి భారీ ఎత్తున రక్త సేకరణ జరుగుతుంది. దేశ వ్యాప్తంగా ఈ కార్యక్రమం ఉంటుంది. అందుకు ప్రతిగా చిరంజీవి కూడా అభిమానులకు తనవంతుగా ఏదో ఒక స్పెషల్ ట్రీట్ ఇస్తుంటారు. ఈసారి ఆ ట్రీట్ విశ్వంభర రిలీజ్ అవ్వాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

## వాళ్లకు కౌంటర్ ఎటాక్ లా సందీప్ ప్లాన్ చేస్తున్నాడా?

నవతరం దర్శకుల్లో సందీప్ రెడ్డి వంగా ఓ స్పెషలిస్ట్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. చేసిన మూడు సినిమాలు పాన్ ఇండియాలో ఎలాంటి విజయాలు నమోదు చేసాయో తెలిసిందే. ఓ కథని..అందులో పాత్రల్ని ఎంత బలంగా చెప్పొచ్చో తానే ప్రూవ్ చేసాడు. సందీప్ రెడ్డిలో ఈ ట్యాలెంట్ నచ్చే అతడి వద్ద సినిమా మేకింగ్ నేర్చుకోవాలని రాంగోపాల్ వర్మ లాంటి సంచలనమే అన్నాడు. దర్శక దిగ్గజం రాజమౌళి సైతం సందీప్ రెడ్డిని న్యూ ఏజ్ మేకర్ గా అభివర్ణించారు. ఇంతకు మించి సందీప్ గురించి చెప్పాల్సింది ఏముంది. అయితే అతడి కథల పట్ల, మేకింగ్ పట్లా అదే స్థాయిలో విమర్శలు కూడా వ్యక్తమయ్యాయి అన్నది అంతే వాస్తవం. క్రిటిక్స్ సహ మేధావర్గం సందీప్ సినిమాల్ని విమర్శించారు. అలాగని వాటిని సందీప్ లైట్ తీసుకోలేదు. తన వెర్షన్ తాను సూటిగానే విమర్శకులకు చెప్పాడు. అంతిమంగా మహిళల్ని కించపరచడం అన్నదే? సందీప్ కథల్లో హైలైట్ అయింది. అయితే తాజాగా సందీప్ రెడ్డి పూర్తి స్థాయిలో ఓ లేడీ ఓరియేంటెడ్ సినిమా చేస్తానని ప్రకటించడం విశేషం. సినిమా అంతా మహిళా పాత్రలతోనే ఉంటుందన్నాడు. ఎక్కడా ఫీమేల్ పాత్ర కనిపించదని... లేడీ ఆర్టిస్టులకే పెద్ద పీట వేసి చేస్తానంటున్నాడు. కానీ ఈ సినిమా చేయడానికి ఓ నాలుగైదేళ్లు అయినా సమయం పడుతుందంటున్నాడు. ప్రస్తుతం తన వద్ద వేరే కథలు ఉన్నాయని, ముందుగా వాటిని పూర్తి చేసి




రిలీజ్ చేయాలన్నాడు.మరి ఇలా మహిళలపై సినిమా చేస్తున్నారంటే గతంలో వచ్చిన విమర్శలకు చెక్ పడుతుందా? అంటే అలాగేమీ ఉండదని...లేడీ ఓరియేంటెడ్ సినిమా తీసినా? ఆ కోణంలో కూడా తనపై విమర్శలు ఎక్కు పెడతారని అభిప్రాయపడ్డాడు. ఫీమేల్ యాంటీ ఓరియేంటెడ్ సినిమాలు చేయడంలో ఉపెంద్ర అప్పట్లో ఓ వెలుగు వెలిగిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఆయన ఆ తరహా సినిమాలు చేయడం మానేసాడు. మళ్లీ ఇంత కాలానికి సందీప్ ఉపెంద్రకు భిన్నంగా మేల్ యాంటీ ఓరియేంటెడ్ చిత్రాలకు తెర లేపుతున్నాడు.



## ఓటీటీలోకి వచ్చేసిన విడాముయార్చి.. ఎక్కడ చూడాలంటే?

తమిళ స్టార్ హీరో అజిత్ సినిమాల కోసం అటు తమిళ ఆడియన్స్ తో పాటూ ఇటు తెలుగు ఆడియన్స్ కూడా ఎంతగానో ఎదురుచూస్తుంటారు. గతేడాది తెగింపు మూవీతో ప్రేక్షకుల్ని పలకరించిన అజిత్, రీసెంట్ గా విడాముయార్చితో ఆడియన్స్ ముందుకొచ్చాడు. అజిత్ సరసన త్రిష ఈ సినిమాలో హీరోయిన్ గా నటించింది. గతేడాది కోలీవుడ్ లో స్టార్ హీరోల నుంచి వచ్చిన ది గోట్, తంగలాన్, ఇండియన్2, కంగువ లాంటి సినిమాలన్నీ అనుకున్న స్థాయిలో ఆడకపోవడంతో తమిళ ఆడియన్స్ ఆశలన్నీ 2025పైనే పెట్టుకున్నారు. ఈ సంవత్సరాన్ని మదగజరాజాతో గ్రాండ్ గా స్టార్ట్ చేసిన కోలీవుడ్ ఇండస్ట్రీ అజిత్ నటించిన విడాముయార్చి ఆ సక్సెస్ ను కంటిన్యూ చేస్తుందనుకున్నారు. ంశ్రీబనీ ఖీవజీట – నవ్వులు పూయిస్తున్న కట్నం ఇబ్బందులు! అందరి అంచనాలకు తగ్గట్టే విడాముయార్చి తమిళంలో సూపర్ హిట్ అయింది. రూ. 100 కోట్లపైగా కలెక్ట్ చేసిన విడాముయార్చి తెలుగులో మాత్రం పెద్దగా ఆడలేదు. తమిళంలో విడాముయార్చి పేరుతో రిలీజైన ఈ సినిమా తెలుగులో పట్టుదలగా రిలీజైంది. ఫిబ్రవరి 6న రిలీజైన ఈ సినిమా ఇప్పుడు ఎలాంటి హడావిడి లేకుండా డైరెక్ట్ గా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ లో ఈ సినిమా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కు వచ్చేసింది. థియేటర్లలో మిస్ అయిన వాళ్లు విడాముయార్చిని ఇప్పుడు ఓటీటీలో చూసేయొచ్చు. మాగిజ్ తిరుమేని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ రోడ్ యాక్షన్ థ్రిల్లర్ మూవీని లైకా ప్రొడక్షన్స్ నిర్మించింది. హాలీవుడ్ మూవీ బ్రేక్ డౌన్ కు రీమేక్ గా తెరకెక్కిన ఈ సినిమాలో యాక్షన్ పార్ట్ చాలా స్టైలిష్ గా కఅనిపిస్తుంది. కంటెంట్ పెద్దగా ఆకట్టుకోకపోవడం వల్లే విడాముయార్చి ఆశించిన స్థాయిలో హిట్ కాలేకపోయింది. కానీ కోలీవుడ్ లో అజిత్ పెద్ద హీరో అవడం వల్ల అక్కడ మాత్రం సూపర్ హిట్ గా నిలిచింది. ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించాడు.




## ఐకాన్ స్టార్ సినిమాలో విల్ స్మిత్ ప్రయత్నం ఫలించలేదా?



: ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తదుపరి చిత్రం ఏడైరెక్టర్ తో అన్నది మరికొన్ని రోజుల్లో క్లారిటీ వస్తుంది. ముందుగా త్రివిక్రమ్ తో పట్టాలెక్కిస్తాడా? అట్లీని తెరపైకి తెస్తాడా? అన్న దానిపై సస్పెన్స్ కొనసాగుతుంది. అయితే నెట్టింట ప్రచారంలో చూస్తే అట్లీ పేరే వినిపిస్తుంది. ముందుగా అట్లీతోనే మొదలవు తుందని...2 026 లో గురూజీ ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుందని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో అట్లీ ప్రాజెక్ట్ కి సంబంధించి మరో ప్రచారం కూడా తెరపైకి వచ్చింది. ఇందులో ఓ ప్రధాన పాత్ర కోసం హాలీవుడ్ నటుడు విల్ స్మిత్ ని తీసుకురావాలని భావించాడుట. కానీ విల్ స్మిత్ పారితోషికం చూసి అట్లీ వెనక్కి తగ్గుతున్నట్లు వినిపిస్తుంది. అయితే అట్లీ విల్ స్మిత్ ని తీసు కొచ్చేంత గొప్ప స్టోరీ సిద్దం చేసాడా? అన్నది పెద్ద డౌట్. ఎందుకంటే అట్లీ సినిమాలన్నీ కమర్శియల్ గానే రెగ్యులర్ ఫార్మెట్ లో ఉంటాయి. అతడి కథలేవి గొప్పగా ఉండవు. నేల విడచి సాము చేయవు. హీరో స్టార్ డమ్ ని తెలివిగా స్క్రిప్ట్ లో కమర్శియల్ లైజ్ చేసి సినిమా తీయడం అన్నది అట్లీకే చెల్లింది. మరి ఇలాంటి కమర్శియల్ స్టోరీ ఒకవేళ విల్ స్మిత్ వరకూ వెళ్లినా అంగీకరిస్తాడా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. మరి ఈ ఐడియా ఎలా వచ్చిందో? ఆ పెరుమాళ్లకే తెలియాలి. అలాగే ఈ సినిమాలో జాన్వీ కపూర్ ని హీరోయిన్ గా తీసుకుంటున్నారుట. ఇప్పటికే జాన్వీ తెలుగు సినిమాలు చేస్తోంది. ఈ కోణంలో బన్నీతో ఛాన్స్ వస్తే ఆమె వదలుకునే అవకాశకమే లేదు. దీన్ని గొప్ప అవకాశం భావించి అంగీకరిస్తుంది. మరో సినిమాతో డేట్లు క్లాష్ కాకుండా ఉంటే చాలు కాదనకుండా ఒకే చేస్తుంది. జాన్వీ కాకుండా ఇంకా మరో ముగ్గురు భామల్ని సైతం స్క్రిప్ట్ డిమాండ్ చేస్తుందిట. అలాగే ఈ సినిమా బడ్జెట్ 600 కోట్లు అని సమాచారం. అందులో వంద కోట్లు అట్లీ-బన్నీ పారితోషకంగానే పోతుందిట. అంటే మిగతా బడ్జెట్ సినిమా నిర్మాణానికి కేటాయిస్తున్నట్లు. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ నిర్మిస్తుంది. ఈ సినిమాతో నిర్మాణంలో బన్నీ వాటా దారుడిగా మారాలని చూసినా? ఆ ఛాన్స్ దక్కలేదని ఇప్పటికే ప్రచారంలో ఉన్న సంగతి తెలిసిందే.

## ఆస్కార్స్– 2025: ప్రియాంక చోప్రా 'అనుజ'కు ఏమైంది?

97వ అకాడమి అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈసారి భారతదేశం నుంచి లఘు చిత్రం 'అనుజ' అవార్డ్ గెలుచుకోవడం ఖాయం అంటూ చాలా ప్రచారం సాగింది. గ్లోబల్ ఐకన్ ప్రియాంక చోప్రా నిర్మాతల్లో ఒకరిగా ఉండి ప్రచారం చేయడంతో అనుజకు బోలెడంత హైప్ వచ్చింది. ఉత్తమ లైవ్ యాక్షన్ లఘు చిత్రం కేటగిరీలో ఈ చిత్రం పోటీపడగా చివరి నిమిషంలో అవకాశం కోల్పోయింది. డచ్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ఐయామ్ నాట్ ఎ రోబోట్' ఉత్తమ లఘు చిత్రంగా అవార్డును దక్కించుకుంది. ఈ విభాగంలో ది లాస్ట్ రేంజర్, ఎ లియెన్, ది మ్యాన్ హూ కుడ్ నాట్ రిమైన్ సైలెంట్ వంటి బలమైన పోటీ చిత్రాలు ఉన్నాయి. కానీ చివరికి 'ఐయామ్ నాట్ ఎ రోబోట్' విజేతగా నిలిచింది. ంశ్రీబనీ ఖీవజీట – నవ్వులు పూయిస్తున్న కట్నం ఇబ్బందులు! ఐయామ్ నాట్ ఎ రోబోట్ లారా కథను తెరపై అందంగా ఆవిష్కరించింది. లారా అంఖుఅఉం పరీక్షలలో పదే పదే విఫలమైన తర్వాత తనకు తానుగా ఒక వింతైన కొత్త నిజాన్ని కనుగొంటుంది. ఈ చిత్రం సెప్టెంబర్ 2023లో నెదర్లాండ్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శితమైంది. ఐడెంటిటీ సహా సాంకేతికతపై ప్రత్యేకమైన దృక్పథంతో రూపొందించిన ఈ లఘు చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. 2024 అమెరికన్ హిందీ భాషా లఘు చిత్రం 'అనుజ' ఇద్దరు సోదరీమణులు జీవన ప్రయాణానికి సంబంధించిన కథ. తత్వవేత్త నుండి ఫిలింమేకర్ గా మారిన ఆడమ్ జె.గ్రేవ్స్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సజ్దా పఠాన్, అనన్య షాన్‌భాగ్, నగేష్ భోంస్లే నటించారు. ఈ కథ తొమ్మిది సంవత్సరాల ప్రతిభావంతురాలైన అమ్మాయి అనుజ, ఆమె సోదరి పాలక్ జీవితాన్ని మార్చే అవకాశం గురించిన పోరాటం కథ. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పేద యువతుల పోరాటాలను తెరపై ఆవిష్కరించే ప్రయత్నమిది. దక్షిణాసియాకు చెందిన కళాకారిణి సుచిత్ర మట్టాయ్ ఈ చిత్రాన్ని నిర్మించారు.

# కార్మిక వర్గాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటాం.

**---ఆర్జీ టు వైస్ ప్రెసిడెంట్ బాదావత్ శంకర్ నాయక్**

**-----ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో కదం తొక్కిన కార్మికులు**

**-----ఓసిపి త్రీ మేనేజర్ కు వినతి పత్రం సమర్పణ**

**---సమస్యలపై సానుకూలంగా స్పందించిన మేనేజర్**

హైదరాబాద్, మార్చి 3, సింగరేణి కార్మిక వర్గాన్ని కంటికి రెప్పోలె కాపాడుకుంటాం,, వారి సమస్యల పరిష్కారం కోసం ఎక్కడి దాకైనా వెళ్లడానికి ఐ ఎన్ టి యు సి పక్షాన మేము సిద్ధంగా ఉన్నామని ఐ ఎన్ టి యు సి ఆర్జి టు వైస్ ప్రెసిడెంట్ బాదావత్ శంకర్ నాయక్, కేంద్ర ప్రధాన కార్యదర్శి అక్రమ్ స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం ఓసిపి త్రీ లో అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలపై మేనేజర్ భరత్ కుమార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణిలోని సింహభాగం ఉత్పత్తిని అందిస్తున్న ఓసిపి త్రీ కార్మికులు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఓసిపి లోని సమస్యలను పరిష్కరించడం ద్వారా ఉత్పత్తి సైతం పెరుగుతుందని ఆయన అధికారులకు సూచించారు. ముఖ్యంగా డంపర్ల యొక్క సస్పెన్షన్లు పూర్తిగా చెడిపోయినందున కార్మికులకు తీవ్రమైన నడుము నొప్పులు వస్తున్నాయన్నారు. దీంతో కార్మికులు రెగ్యులర్గా డ్యూటీలు సైతం చేయలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపోతే హాల్ రోడ్ల పరిస్థితి కూడా కొంత ఇబ్బందిగా మారిందన్నారు. దుమ్ము, ధూళి నివారణకై సరిపడ ట్యాంకర్లను , గ్రేడర్లను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి మిషనరీ కి సంబంధించి క్యాబిన్లకు ఉన్నటువంటి విండోస్ ను, బీడింగ్లను ఏర్పాటుచేసి ఏసీలు పనిచేసేలా చూడాలన్నారు .ఇకపోతే 60 పార్కింగ్ యార్డులో రెస్ట్ సెల్టర్ ను ఏర్పాటు చేయడంతో పాటు డస్ట్ క్లీనర్ యంత్రాన్ని సైతం ఏర్పాటు చేయాలన్నారు. డ్రిల్ ఆపరేటర్లకు సంబంధించి డ్రిల్లులకు అన్ని విధాల మరమ్మత్తులు చేపించడంతోపాటు వారికి ట్రాన్స్పోర్ట్ వెహికల్స్ కొరత లేకుండా చూడగలరాన్నారు. పేస్ టుకు సంబంధించి సరిపడా మ్యాన్ పవర్ ను కేటాయించాలన్నారు. అన్ని డంపర్లకు షెడ్యూల్ ప్రకారం వాటర్ సర్వీసింగ్ చేపించాలన్నారు.అదేవిధంగా ఓసిపి లోని జనరల్ మజ్దూర్లను ఒక పనికి కేటాయించిన తర్వాత మరొక పనికి కేటాయించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫేస్ టు లో కన్వేయర్ ఆపరేటర్లుగా యాక్టింగ్ చేస్తున్న వారిని ప్రమోషన్స్ ఇచ్చేలా తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. టెక్నీషియన్లకు సరిపడా టూల్సును అందించాలన్నారు. వేసవికాలం సమీపిస్తున్నందున ట్రిప్మెన్లకు సరిపడ రెస్ట్ సెల్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా రెస్ట్ హాల్లో దుమ్ము ధూళి, కోతుల బెడద ఉన్నందున పాడైపోయిన విండోస్ ను తొలగించి కొత్త కిటికీలను ఏర్పాటు చేయాలన్నారు. సమస్యలు విన్న ఓసిపి 3 గని మేనేజర్ భరత్ కుమార్ మాట్లాడుతూ సత్వరమే సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. అంతకుముందు ఓసిపి త్రీ కి చేరుకున్న వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, కేంద్ర ప్రధాన కార్యదర్శి అక్రమ్ వెంట సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం సమర్పించుటకై కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, కదం తొక్కారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జాయింట్ సెంటర్ సెక్రటరీ దశరథం గౌడ్, కేంద్ర నాయకులు సాలిగామ మల్లేష్ తో పాటు ఇతర కేంద్ర, డివిజన్ నాయకులు సంపత్ రెడ్డి, రవీందర్,భీమిని సత్యనారాయణ,కొక్కిరాల శ్రీనివాస్,ఆకుల రాజయ్య, తోకల సమ్మయ్య, ఇట్ల శ్రీనివాస్, వేల్పుల తిరుపతి రెడ్డి,గుర్రం రవి,మల్లికార్జున్, పెగడపల్లి శ్రీను, గాజుల రామచందర్, పోచంపల్లి మధు ,చేరాలు, జనార్దన్ రెడ్డి తో పాటు తదితర కార్మికులు ఉన్నారు.

# బూర్గంపాడు అశ్వాపురం పినపాక కరకగూడెం మణుగూరు మండలంలో బెల్ట్ షాపుల పర్వం..

**బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలి సామాజిక సేవకులు కర్నే బాబురావు పోరాటం**

భద్రాద్రి కొత్తగూడెం పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం మద్యం మాఫియా. మండలంలో మూడు షాపులకు అబ్కారీ శాఖ అనుమతివ్వగా ముగ్గురు మద్యం షాపు యజమానులు సిండికేట్ గా మారి బెల్ట్ షాపులకు సరఫరా చేస్తూ ఊరూరా మినీ వైన్ షాపులను ఓపెన్ చేశారు. ఎనీ టైం ముందు లభించే విధంగా ఏర్పాట్లు చేసేసుకున్నారు. మద్యంషాపులకు ఒక రేటు.. బెల్టాపులకు ఒక రేటు ఫిక్స్ చేసి అమ్మకాలు సాగిస్తున్నారు. బెల్ట్ షాపులు నడపాలంటే ముందుగా వైన్ షాపులతో ఒప్పందం కుదర్చుకున్నాకే వ్యాపారం సాగించాలి లేదంటే అధికారులతో తనిఖీలు చేయిస్తానంటూ ఓ బినామీ వ్యాపారి మద్యం వ్యాపారంలో సిండి “కేటు” మాయాజాలంలో సాకేతపురి మార్క్ చూపిస్తున్నట్లు ప్రచారం సాగుతుంది. మన వ్యాపారానికి సహకరించుకుంటే మీ మీ బెల్ట్ సంగతి అంతే అంటూ బెల్ట్ షాపుల నిర్వాహకులకు యజమాని హిత బోధ చేస్తున్నట్లు పలువురు గొలుసు కట్టు దుకాణదారులు మీడియా ముఖంగా ఆవేదన వెల్లడించారు. కాగా ఆయన కను సన్నల్లోనే మద్యం సిండికేట్ దందా సాగుతుండగా అడ్డుకోవాల్సిన అధికారులు సైతం జి హుజూర్ అంటూ ఆయనకి వత్తాసు పలుకుతూ తనిఖీలు మరసి ఆ సిండికేట్ సాకేతపురి ఇచ్చే నెలవారి మామూళ్లకే అలవాటు పడి ఆయన కనుసన్నల్లోనే అధికారులు పనిచేస్తున్నట్లుగా స్పష్టం అర్థం అవుతోంది. మండలంలో సాగుతున్న మద్యం సిండికేట్ వ్యాపారంపై పలు పత్రికలు వరుసగా కథనాలు ప్రచురించడమే కాకుండా అధికారుల, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. అధికారులు చర్యలు తీసుకుంటామని చెబుతున్నా ఇప్పటి వరకు షాపుల వైపు కన్నెత్తి చూడటం లేదంటే విధుల్లో వారి వైఖరి ఏంటో స్పష్టంగా అర్థమవుతుంది.మద్యం వ్యాపారులకు అబ్కారీ అధికారులకు అండర్ స్టాండింగ్ కుదిరిందనే ప్రచారంతో పాటు మండలంలో మద్యం వ్యాపారులకు బెల్ట్ షాపుల నిర్వహాకులకు లెక్క కుదిరిందని సమాచారం. మద్యం వ్యాపారం ఎలా చేసినా అడిగేందుకు అధికారులు అడ్డురారని నేను చూసు కుంటానని మద్యం డాన్ అశ్వాపురం “పెద్దన్న” అభయం ఇస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం . తమకు అడ్డు లేనప్పుడు ఎవరేం చేస్తే ఏంటీ అనే విచ్చల విడితనంతో మండలలో మద్యం సిండికేట్ రెచ్చిపోతోంది.మండలంలో మద్యం కల్తీ కూడా జరుగుతోందని కొంత మంది మందు బాబులు ఆరో పిస్తున్నారు. ఎక్కువ ధరలు కలిగిన మద్యం సీసాల్లో నీళ్లతోపాటు చీప్ లిక్కర్ మందును నింపుతూ కల్తీ దందా చేస్తున్నారంటూ పేర్కొంటుండటం గమనార్హం. లిక్కర్ కంపెనీల నుంచి నాణ్యతతో వస్తున్న బాటిళ్లు, అధిక ధరలు కలిగిన మద్యం సీసాలను కల్తీ చేస్తున్నారంటూ చెబుతుండటం గమనార్హం. ఈ సీసాల మూతలను ఒడుపుతో తొలగించి అందులో నుంచి కొంత మద్యాన్ని పక్కనబెట్టి ఆ స్థానంలో తక్కువ ధర ఉన్న చీప్ లిక్కర్ ను మిక్స్ చేస్తున్నారంటూ చెబుతున్నారు. వాసన రాకుండా స్పిరిట్ కలుపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ఆబ్కారి శాఖ కేవలం గుడుంబా పై మాత్రమే దాడులు నిర్వహిస్తారా? పట్టణాలు, పల్లెల నడి బోడ్డులో ఉండి పచ్చని కాపురంలో చిచ్చు పెట్టిటే బెల్ట్ షాపులు మాత్రం కనబడావా? అనిపలు ప్రజాసంఘాల నాయకులలు ముక్తకండంతో ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మణుగూరు ఆబ్కారి శాఖ అధికారులు నిద్ర బత్తు వదిలి బెల్ట్ షాపులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.అశ్వాపురం మద్యం బెల్ట్ షాపులపై ఎన్నో పత్రికల్లో సైతం వార్తలు వచ్చిన మణుగూరు ఆబ్కారి శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం పై సిండికేట్ కి ప్రత్యక్షంగానే ఆబ్కారి శాఖ అధికారులు మద్దతు తెలుపుతున్నారని పలు అనుమానాలు సైతం ప్రజల్లో నెలకొన్నాయి.

## క్రీడల గురించి రాజకీయ నాయకులు తక్కువ మాట్లాడాలి : కేసీ త్యాగి





టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పై మాజీ స్పోర్ట్స్ జర్నలిస్టు, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి షామా మహ్మద్ చేసిన బాడీ షేమింగ్ కామెంట్స్పై తీవ్ర దుమారం రేగుతోంది. రోహిత్ శర్మ ఫ్యాన్స్, క్రికెట్ ప్రేమికులు, బీజేపీ నాయకులు షామా వ్యా?ఖ్యలను తప్పుపడుతున్నారు. రోహిత్ శర్మ ప్రపంచ స్థాయి ఆటగాడని, ఆయన గురించి బాడీ షేమింగ్ చేయడం, క్రికెట్లో ఆయన సాధించిన ఘనతలను తక్కువ చేసి మాట్లాడటం సరైనదిగా కాదని అంటున్నారు.తాజాగా జేడీయూకు చెందిన సీనియర్ నాయకుడు కేసీ త్యాగి కూడా షామా మహ్మద్ కామెంట్స్పై స్పందించారు. రోహిత్ శర్మపై షామా మహ్మద్ కామెంట్స్ విషయాన్ని ఓ మీడియా సంస్థ కేసీ త్యాగి దగ్గర ప్రస్తావించగా ఆయన తన స్పందన తెలియజేశారు. కాంగ్రెస్ మహిళా అధికార ప్రతినిధి షామా మహ్మద్ ఆ వ్యాఖ్యలు చేసేముందు రోహిత్ శర్మ సాధించిన భారీ స్కోర్లను చూడాల్సిందని ఆయన వ్యాఖ్యానించారు. అయినా రాజకీయ నాయకులు క్రీడలకు సంబంధించిన విషయాల్లో జోక్యాన్ని తగ్గించుకోవాలని సూచించారు.

## రామజపంతో మారుమోగిన ఆంజనేయ స్వామి ఆలయాలు

జగిత్యాల,జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం పరిధిలో ఆంజనేయ స్వామి ఆలయాలు శ్రీరామ నామ జపంతో మారుమోగాయి. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని 41 రోజుల ముందు మండల దీక్షను స్వాములు స్వీకరించారు. జిల్లా సరిహద్దు లో గల గండి హనుమాన్ ఆలయం కు జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నిజామాబాదు, ఆదిలాబాద్ జిల్లా లకు చెందిన దీక్ష పరులు ఉదయం నుండి దీక్షలు చేపట్టారు. అటు మెట్ పల్లి పట్టణం లోని, కాశీ బాగ్, స్వయంభు హనుమాన్, అభయాస్త హనుమాన్ ఆలయాలు ఆంజనేయ స్వామి దీక్షాపరులతో కిటకిటలాడాయి. ఆలయాల అర్చకులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి దీక్షా స్వాములకు మాలాధారణ వేశారు. అనంతరం 41 రోజుల పాటు స్వాములు తీసుకోవలసిన నియమ నిబంధనలను వివరించారు. దీక్ష పరులతో ఆలయాలు భక్తి భావంతో పాటు కాషాయవర్ణంగా మారాయి.

# కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో ఎండుతున్న పంటలు : కొప్పుల ఈశ్వర్

ధర్మారం, మార్చి3 : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో ధర్మపురి నియోజకవర్గంలో వరి పంటలు ఎండుతున్నాయని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలోని నంది రిజర్వార్కు అనుబంధంగా నిర్మిస్తున్న లింక్ కాల్వ పనులు మధ్యలో నిలిచిపోయాయి. దీంతో సోమవారం ధర్మారం, ఎండపల్లి, వెల్గటూరు మండలాలల్లోని కాల్వ చివరి గ్రామాల రైతులు, పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో మూడు సంవత్సరాల క్రితం మల్లాపూర్ నుంచి వెల్గటూరు మండలంలోని చివరి గ్రామాలకు సాగునీటికి శాశ్వత పరిష్కారం అందించడానికి



రూ.13 కోట్ల నిధులను మంజూరు చేయించామన్నారు. ఆ నిధులతో నంది రిజర్వాయర్ నుంచి రెండున్నర కిలోమీటర్ల పాటు లింకు కాలువ పనులు ప్రారంభించగా దాదాపు 90 శాతం పూర్తయిందని ఆయన వివరించారు. కానీ మిగతా కేవలం 10 శాతం పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయించడం లేదని విమర్శించారు. ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాల్వ పూర్తి చేయిం చడానికి శ్రద్ధ వహించడం లేదని ఆరోపించారు. లక్ష్మణ్ కుమార్కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా లింక్ కాలువ నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన సవాల్ చేశారు. అదేవిధంగా సారంగాపూర్ మండలంలోని రోళ్ల వాగు పనులు పూర్తి చేయాలన్నారు. తనను విమర్శించే నైతికత లక్ష్మణ్ కుమార్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆయన అన్నారు. రైతులకు సాగునీరు ఇవ్వని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు.

## బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం.. కేంద్రమంత్రులు రాజీనామా చేయాలి : సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని నిధుల కేటాయింపు సరిగా జరగలేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ను పునర్ సమీక్షించాలని.. లేని పక్షంలో తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరగడంతోపాటు కార్మికులకు అందాల్సిన నిధులను మదింపు చేశారని అలాగే సంక్షేమ పథకాలకు బడ్జెట్ కేటాయింపులు జరగలేదన్నారు. ప్రాజెక్టులు ఫ్యాక్టరీల అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. విద్య వైద్యానికి సరైన నిధులు కేటాయించకపోవడంతోపాటు రైతులకు ఇవ్వాల్సిన సబ్సిడీలను తగ్గించారని అన్నారు.రాష్ట్రప్రభుత్వం ప్రకటించే బడ్జెట్లో 6 గ్యారంటీలకు నిధులు కేటాయించాలన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మండ్లు కేటాయిస్తామని ప్రస్తుతం ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలన్నారు.

## ఎంజీయూలో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాల అభివృద్ధి : వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్



నల్గొండ విద్యావిభాగం (రామగిరి) మార్చి 3 : ఇవాళ నల్గొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలోని తన చాంబర్లో యూనివర్సిటీ వీసీ, ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ ఇండియా లిమిటెడ్తో క్రీడా ప్రాంగణాల అభివృద్ధికై అవగాహన ఒప్పంద సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ.. విద్యతోపాటు క్రీడలను ప్రోత్సహించేలా అత్యంత ఆధునిక టెక్నాలజీతో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేస్తామని యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. యూనివర్సిటీలోని 2160 స్క్వేర్ మీటర్ల ఇండోర్ స్టేడియం ఫ్లోరింగ్, సింథటిక్ ట్రాక్ నిర్మాణాలపై ఒప్పందం చేశారు.అదేవిధంగా ఇండోర్ స్టేడియంలో బాస్కెట్బాల్, వాలీబాల్ షటిల్ కబడ్డీ వంటి క్రీడలను నిర్వహించేందుకు కోర్టులను ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులకు ఆయా అంశాలపై శిక్షణ ఇస్తామని చెప్పారు. తెలంగాణలో బీపీఈడీ కోర్సులో ప్రవేశానికి నిర్వహించే అర్హత పరీక్షను ఎన్జీయూ క్రీడామైదానాల్లో ఉన్నత విద్యా మండలి సహకారంతో విజయవంతంగా నిర్వహించామని సూచించారు.ఇంజనీరింగ్ ప్రాజెక్టు ఇండియా లిమిటెడ్ ప్రతినిధులు నారాయణ్ నాయక్ మాట్లాడుతూ.. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అందుబాటులో ఉండేలా అత్యంత ఆధునిక క్రీడా మైదానాలను నిర్మించి అందజేస్తామని తెలిపారు. అనంతరం ఎంవోయూ పత్రాలను పరస్పరం మార్పిడి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో రిజిస్టర్ ప్రొఫెసర్ అలవాల రవి, యూనివర్సిటీ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆకుల రవి, యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ హరీష్ కుమార్, స్పోర్ట్స్ బోర్డు సహాయ కార్యదర్శి డాక్టర్ ఆర్ మురళి డాక్టర్ వై శ్రీనివాస్ రెడ్డి, స్పోర్ట్స్ బోర్డ్ కోఆర్డినేటర్ డాక్టర్ చింతా శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 7న తెలుగులో ఛావా

హైదరాబాద్, మార్చి 3, బాలీవుడ్ టాప్ హీరో విక్కీ కౌశల్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జంటగా నటించిన లేటెస్ట్ హిస్టారికల్ యాక్షన్ డ్రామా ‘ఛావా’ ఫిబ్రవరి 14న హిందీలో రిలీజైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ మూవీ తెలుగు వెర్షన్ను గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్ బ్యానర్పై మార్చి 7న రిలీజ్ చేయనుండగా.. తాజాగా మూవీ టీం ట్రైలర్ను రిలీజ్ చేసింది. ఛత్రపతి శివాజీ కుమారుడు శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ‘ఛావా’ తెలుగులోనూ అదే హైప్ క్రియేట్ చేస్తోంది. మూవీలో శంభాజీ భార్య యేసుబాయిగా రష్మిక అద్భుతంగా నటించారు. ‘మరాఠాల సింహం లేనప్పటికీ తన వేటను ఈ ఛావాను కొనసాగిస్తాడు’, ‘గర్జనకు లొంగకపోతే పంజా వేటు తప్పదు’ అంటూ చెప్పే డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. ఫిబ్రవరి 14న హిందీలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా రికార్డులు కొల్లగొట్టింది. శంభాజీ మహారాజ్గా విక్కీ కౌశల్ నటన, యాక్షన్ వేరే లెవల్. ఆయన భార్య యేసుబాయి రోల్లో రష్మిక నటనకు ఆడియన్స్ ఫిదా అయ్యారు. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం, సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ స్వరాలు, బీజీఎంకు ప్రేక్షకులు జేజేలు పలికారు. దినేష్ విజయన్ నిర్మాతగా వ్యవహరించగా.. మూవీలో అక్షయ్ ఖన్నా, డయానా పెంటీ, అశుతోష్ రాణా, దివ్య దత్తా, వినీత్ కుమార్ సింగ్, సంతోష్ జువేకర్, కిరణ్ కర్మాకర్, అలోక్ నాథ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. సినిమా విడుదలై చాలా రోజులైనా ఇప్పటికీ ఆ హిస్టారికల్ మేనియా నడుస్తుందంటేనే ఆడియన్స్ ఈ మూవీలో నటనకు ఎంత అడిక్ట్ అయ్యారో అర్థం చేసుకోవచ్చు. థియేటర్లలో క్లైమాక్స్ సన్నివేశాల్లో ప్రేక్షకులు కన్నీళ్లు పెట్టుకుని నినాదాలు చేసిన వీడియోలు వైరల్గా మారాయి. ఇప్పటివరకూ ఈ సినిమా దాదాపు రూ.250 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించినట్లు తెలుస్తోంది.దీంతో ఈ మూవీని తెలుగులోనూ రిలీజ్ చేయాలనే డిమాండ్లు పెరిగాయి. దీంతో మేకర్స్ తెలుగు వెర్షన్ను విడుదల చేసేందుకు ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్కు చెందిన గీతా ఆర్ట్స్ సంస్థ ముందుకొచ్చింది. డబ్బింగ్ కార్యక్రమాలన్నీ పూర్తి చేసుకుని ఈ నెల 7న థియేటర్లలోకి ఈ మూవీ తెలుగు వెర్షన్ రానుంది. సినిమాలో హీరో పాత్రకు టాప్ హీరో జూనియర్ ఎన్టీఆర్ డబ్బింగ్ చెప్తారనే రూమర్స్ వినిపించినా అది నిజం కాదని ఆ తర్వాత క్లారిటీ వచ్చింది. ఈ సినిమా తెలుగు వెర్షన్ సైతం అంతే హిట్ అవుతుందని భావిస్తున్నారు.

## ఫస్ట్ నైట్ అన్నాడని చంపేసిన నవ వధువు

చెన్నై, మార్చి 3, (న్యూస్ పల్స్)పెళ్లయి నెల రోజులు అయ్యిందో లేదో.. భర్తతో కాపురం ఇష్టం లేదు అంటూ అతన్ని చంపాలని చూసిందో భార్య. భర్తపై విషప్రయోగం చేసింది. జ్యూస్లో పాయిజన్ కలిపి ఇచ్చేసింది. ఇది తాగిన అతను అపస్మారక స్థితికి చేరుకున్నాడు. ప్రస్తుతం ఆస్పత్రిలో కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నారు. త భర్తతో కాపురం ఇష్టం లేదని ఆ మహిళ చెప్తోంది. ఇదే విషయంపై గతంలో భర్త నిలదీయడంతో వేరే వ్యక్తిని ప్రేమించానని చెప్పింది. ఐతే..పెద్దమనుషుల పంచాయితీలో రాజీ కుదిరింది.. కానీ పంచాయితీ తర్వాత కూడా ఆమె ప్రేమాయణం కొనసాగించింది. తాజాగా జ్యూస్లో విషం కలిపి భర్తకు ఇచ్చింది ఆ భార్య.కడలూరు జిల్లాకు చెందిన సుందరమూర్తికి కలైయరసన్ అనే కుమారుడు ఉన్నాడు. జనవరి 26న పెద్దలు అతనికి ఆర్తి (పేరు మార్చాం) అనే యువతితో వివాహం చేశారు. అయితే ఆర్తికి ఈ పెళ్లి అస్సలు ఇష్టం లేదు. తల్లిదండ్రులు పట్టుబట్టడం వల్లే ఆమె తప్పనిసరి పరిస్థితుల్లో ఒప్పుకుంది. ఆమె పెళ్లికి ముందే ఒకరిని ప్రేమించినట్లు సమాచారం. అయితే ఫస్ట్ నైట్ రోజు ఆర్తి తన ప్రియుడితో వీడియో కాల్ చేయడంతో కలైయరసన్ షాక్ అయ్యాడు. కుమార్తెను మందలించమని చెప్పి అమ్మగారింటికి పంపాడు. పుట్టింటివారు మళ్లీ సర్దిచెప్పి అత్తారింటికి పంపారు. అయితే తన ప్రేమికుడితో ఎడబాటును తట్టుకోలేకపోయిన ఆర్తి.. ఫిబ్రవరి 20వ తేదీన సాఫ్ట్ డ్రింక్లో విషం కలిపి.. భర్త కలైయరసన్కు ఇచ్చింది. దీంతో అతను ఇప్పుడు చావుబ్రతుకుల్లో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై కడలూరులోని పుదుచత్తారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నమోదైంది. ఆర్తిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కలైయరసన్ తల్లిదండ్రులు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేశారు.

# చికెన్ మేళాకు ఎగబడ్డ జనం

## పోటీపడి చికెన్ వంటకాల ఆరగింపు

రాజమండ్రి,మార్చి3: బర్డ్ ఫ్లూ నేపథ్యంలో ప్రజల్లో అపోహలను తొలగించేందుకు రాజమండ్రిలో చికెన్ మేళాకు అనుహ్య స్పందన లభించింది. చికెన్ వంటకాలను తినడానికి నాన్ వెజ్ ప్రియులు క్యూ కట్టారు. మేళాలో వివిధ రకాల చికెన్ వంటకాలను ఏర్పాటు చేశారు. చికెన్ వంటకాలను ఆరగించడానికి నాన్ వెజ్ ప్రియులు ఎగబడ్డారు. చికెన్ హోల్ సేల్ అండ్ రిటైల్ వర్తక సంఘం ఆధ్వర్యంలో రాజమండ్రి ఆజాద్ చౌక్ సెంటర్లో ఈ చికెన్ మేళాను ఏర్పాటు చేశారు. చికెన్ 100 డిగ్రీల వేడిలో ఉడికించి తినడం వల్ల బర్డ్ ఫ్లూ మనిషికి వచ్చే అవకాశం లేదని తెలియజెప్పడానికి ఈ మేళా ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. బర్డ్ ఫ్లూ భయంతో చికెన్, గుడ్డు అమ్మకాలపై తీవ్ర ప్రభావం చూపిందని నిర్వాహకులు ఆవేదన చెందారు. పౌల్ట్రీ రంగానికి అపార నష్టం వాటిల్లిందని అన్నారు. చికెన్ మేళాకు అనూహ్యస్పందన రావడం తమకు చాలా సంతోషంగా ఉందన్నారు. బర్డ్ ఫ్లూ నేపథ్యంలో గత కొన్ని నెలలుగా తెలుగు రాష్ట్రాల్లో చికెన్ అమ్మకాలు పడిపోయాయి. బర్డ్ ఫ్లూ కారణంగా చాలామంది చికెన్ చినడం మానేశారు. అయితే ప్రజలు ప్రస్తుతం కోడి మాంసం, గుడ్లు ఎలాంటి సందేహం లేకుండా తినొచ్చని అధికారులు చెబుతున్నారు. వైరస్ 75 డిగ్రీల సెంటిగ్రేడ్ వద్ద చనిపోతోందని.. ఇంట్లో గుడ్లు, మాంసాన్ని 100 సెంటిగ్రేడ్ వరకు ఉడికిస్తాం కాబట్టి తినటంతో ఎలాంటి సందేహం లేదని అధికారులు వివరిస్తున్నారు. ఇటీవల గుంటూరులోనూ చికెన్ మేళాకు ప్రజలు ఎగబడ్డారు. హైదరాబాద్‌లోనూ ఇదే పరిస్థితి . చికెన్ తినడం వల్ల బర్డ్‌ఫ్లూ రాదని పౌల్ట్రీ యజమానులు పేర్కొన్నారు.




# చంద్రబాబు పాలన టిడిపికా...ప్రజలకా

## లోకేశ్‌ను సిఎం చేసే యత్నంలో బాబు

## మండిపడ్డ వైకాపా నేత తాటిపర్తి చంద్రశేఖర్

అమరావతి,మార్చి3: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం టీడీపీ నేతల కోసం పనిచేస్తారా?.. లేదా ప్రజలందరి కోసం పనిచేస్తారా? అని వైసీపీ అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ప్రశ్నించారు. తన కొడుకును సీఎం చేసుకోవటానికి నారా లోకేష్ నియోజకవర్గానికి నిధులు మళ్లిస్తున్నారన్నారని, ప్రశ్నించిన వైసీపీ నాయకులపై అక్రమ కేసులుపెట్టి జైళ్లకు పంపిస్తున్నారన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కు నిధులు కేటాయింపులు చేయకుండా మంత్రి నిమ్మల మాటలతో సరిపెడుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు కాదు.. విషం చిమ్మే నాయకుడు అన్నట్లుగా చిత్తూరు పర్యటనలో మాట్లాడారని ఎమ్మెల్యే తాటిపర్తి పేర్కొన్నారు. అమరావతిలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ? 'చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు అని టీడీపీ నేతలు డబ్బా కొడతారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు కాదు.. విషం చిమ్మే నాయకుడు అన్నట్లుగా చిత్తూరు పర్యటనలో మాట్లాడారు. ఇంత ద్వేషాన్ని కడుపులో పెట్టుకొని బాబు రాజ్యాంగబద్ధంగా పరిపాలన చేస్తారా?. నేను రాజకీయాలు మాత్రమే చేస్తా.. సుపరిపాలన కాదు అన్నట్లుగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. హోంమంత్రి మేము అనుకుంటే వైసీపీ నేతలు రోడ్ల మీద తిరగలేరు అన్నట్లుగా మాట్లాడుతారు. రాగ ద్వేషాలతో సీఎం, హోంమంత్రి మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి కేవలం టీడీపీ నేతల కోసం పనిచేస్తారా? లేక ప్రజలందరి కోసం పనిచేస్తారా అని ప్రశ్నించారు.

# స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన దిశగా ఏపీ బడ్జెట్

శ్రీకాకుళం(విజయ సారథి)కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టడం జరిగిందని, సంక్షేమము, అభివృద్ధి హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చి విధంగా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన దిశగా బడ్జెట్ ఉందని అన్నారు. శ్రీకాకుళం పట్టణంలోని 80 ఫీట్ రోడ్లో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాదారపు వెంకటేశ్ సింతు, సుధాకర్,




అంపోలు మూర్తి, చిట్టి నాగభూషణం, ప్రధాన విజయారాం మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని పూర్తిగా దిగజార్చి క్లిష్ట పరిస్థి తుల్లో రాష్ట్రాన్ని తిరిగి సంక్షేమ రాష్ట్రంగా తీసుకువచ్చేందుకు తీర్చిదిద్దే బడ్జెట్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి ప్రత్యేక అభినందనలు తెలుపు తెలుపుతున్నామన్నారు. ఎన్టీఆర్ భరోసా2014 -2019వ సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం మూలధనాన్ని 59 శాతం ఖర్చు చేస్తే 2019 నుంచి 2024 వరకు వైకాపా ప్రభుత్వం 22 శాతం మాత్రమే ఖర్చు పెట్టిందని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మూలధనం 60%కి తగ్గిందన్నారు. ఎన్టీఆర్ భరోసా కు 27,518 కోట్లు, తల్లికి వందనం 9,407 కోట్లు, అన్నదాత సుఖీభవకు 6300 కోట్లు, పోలవరం కు 6705 కోట్లు కేటాయించారని. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు వృద్ధాప్య పింఛన్లు, 4000, దివ్యాంగులకు 15000 పెంచి వారికి ఆదుకుంటున్నారని అన్నారు. వైద్య రంగానికి, మహిళా సంక్షేమానికి, విద్య రంగానికి, వ్యవసాయ రంగానికి ఇలా అన్ని రంగాలకు సముచిత స్థానం కల్పించారని తెలిపారు. బీసీ సంక్షేమానికి 47,456 కోట్లు, ఎస్సి సంక్షేమానికి 20,281 కోట్లు, ఎస్టి సంక్షేమానికి 8,159 కోట్లు ఇలా అన్ని కులాల సంక్షేమానికి పూర్తిస్థాయిలో విధులు కేటాయించడం జరిగిందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 100 విశ్వవిద్యాలయంలో మన రాష్ట్రానికి చెందిన విశ్వవిద్యాలయం టాప్ విశ్వవిద్యాలయంలో నిలవడం గొప్ప విషయం అని దీనిబట్టి విద్యపై ఎంత ప్రాధాన్యత ఇస్తారు తెలుస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు రమణ మాదిగ, కొమనాపల్లి రామరాజు, వెంకన్న యాదవ్, అందవరపు సంతోష్ కుమార్,కొయ్యన జగదీష్, సిమ్మ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మహిళలందరూ ఆత్మ రక్షణ నైపుణ్యాలు కలిగి ఉండాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం(విజయ సారథి): ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కోవడంలో మహిళలే స్వయంగా ఆత్మ రక్షణ నైపుణ్యాలు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మహిళాలోకానికి పిలుపునిచ్చారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో ఆరు నుంచి తొమ్మిదవ తరగతి చదివే విద్యార్థినులకు ఆత్మ రక్షణ నైపుణ్యాలను నేర్పించే అనంత ఆత్మరక్షణ కార్యక్రమాన్ని సోమవారం నగరంలోని విద్యుత్ నగర్ లో ఉన్న శ్రీకృష్ణదేవరాయ మున్సిపల్ హైస్కూల్లో జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.×- ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేవలం విద్యార్థులకే కాకుండా మహిళా ఉపాధ్యాయులు విద్యార్థినుల తల్లులను కూడా ఇందులో భాగస్వాములను చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే ఆత్మరక్షణ, మానసిక ధైర్యం తదితర అంశాలపై విద్యార్థులకు, యువతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 495 ప్రభుత్వ యాజమాన్య ఉన్నత పాఠశాలల్లో ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి చదువుతున్న 45,640 మంది విద్యార్థులకు 20 సెషన్లలో ఈ నైపుణ్యాలను నేర్పించనున్నట్లు తెలిపారు. విద్యార్థులతోపాటు వ్యాయామ ఉపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులు ఈ నైపుణ్యాలు నేర్చుకోవాలని ఈ కార్యక్రమం తర్వాత కూడా వారు నిత్యం విద్యార్థినులకు ఈ మెలకువలను బోధించాలని పిలుపునిచ్చారు. అవసరమైన మేరకు ఇంకా ప్రతి మహిళ ఆత్మ రక్షణ మెలకువలను నేర్చుకునేలాగా కార్యక్రమాలు నిర్వహించాలని, అందుకు అవసరమయ్యే నిధులను కూడా మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆడది అబల కాదు సబల అని నిరూపించేలాగా అనంత మహిళా శక్తి ఆత్మరక్షణ నైపుణ్యాలను నేర్చుకోవాల న్నారు.- సమగ్ర శిక్ష ఏపీసి శైలజ మాట్లాడుతూ సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ యాజమాన్య ఉన్నత పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మామూలు విద్యతోపాటు ఆత్మ రక్షణ విద్య కూడా సమాజంలో విద్యార్థులకు అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల పరీక్షల సన్నద్ధతకు ఎలాంటి అడ్డంకులు ఏర్పడకుండా సజావుగా కార్యక్రమాలను పూర్తిచేసేలా ఇన్స్ట్రక్టర్లతో ప్రధానోపాధ్యాయులు సహకరించి కార్యక్రమం విజయవంతం అయ్యేలా చూడాలని ఏపీసి జిల్లాలోని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అనంతరం అనంతపురం తహసిల్దార్ హరికుమార్, ఎంఈఓ వెంకట స్వామి తదితరులు మాట్లాడారు.- ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సీఎంవో గోపాలకృష్ణ, ఏఎమ్ఓ చంద్రశేఖర్ రెడ్డి, గురువుని కృష్ణ, నారాయణస్వామి, పాఠశాల హెచ్ఎం శామ్సన్ కుమార్, శిక్షణ నిర్వాహకులు మురళి, రవి, స్వరాజ్యలక్ష్మి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి భానుజా తదితరులు పాల్గొన్నారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీస్ టాక్స్ సరైన పద్దుకు జమచేయండి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల(విజయ సారథి):ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతం నుండి మినహాయింపయ్యే సర్వీస్ టాక్స్ సరైన పద్దు క్రింద జమయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఈఎస్ఐ (సర్వీస్ టాక్స్) మినహాయింపు పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతం నుండి ప్రతి నెల సర్వీస్ టాక్స్ చెలిస్తున్నారా లేదా ? ఒకవేళ మినహాయింపు అయ్యే ఈఎస్ఐ సర్వీసు టాక్స్ ఏ పద్దు క్రింద జమ అవుతుందనే అంశాలపై జిల్లా అధికారులకు అవగాహన ఉండాలన్నారు. సర్వీసు టాక్స్ చెల్లించడం ద్వారా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఈఎస్ఐ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య చికిత్స పొందే అవకాశం ఉంటుందన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరూ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. వచ్చే సోమవారం అన్ని శాఖల్లో ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వివరాలతో హాజరు కావడంతోపాటు సర్వీసు టాక్స్ ఏ పద్దు క్రింద జమ అవుతుందనే విషయాలపై సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు.అనంతరం ఈఎస్ఐ కార్పొరేషన్ బ్రాంచ్ మేనేజర్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలకు సంబంధించి వారిని ఈఎస్ఐలో నమోదయ్యే విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ రామునాయక్, ఈఎస్ఐ కార్పొరేషన్ బ్రాంచ్ మేనేజర్ దుర్గ ప్రసాద్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అమరావతికథల సృష్టికర్త

## సత్యం శంకరమంచి జయంతి

గుంటూరు,మార్చి3: అమరావతి కథల సృష్టికర్త అయిన సత్యం శంకరమంచి జయంతి మార్చి 3న జరుపుకుంటున్నాం. సత్యం శంకరమంచి పుట్టి ఇప్పటికి 88ఏళ్ళు పూర్తయ్యాయి. కానీ, 50ఏళ్లకే ఆయనకు నూరేళ్లు నిండాయి. నూరేళ్లే కాదు,ఎన్నేళ్ళైనా నిండుగా నిలిచివుండే అజరామరమైన అమరావతి కథలు అపురూప శిల్పాలు అని ఎందరెందరో మహామహులు పొగడ్తల పొన్నచెట్లు నాటారు. ఈ కథా సంపుటిని 1979లో రాష్ట్ర సాహిత్య అకాడెమి పురస్కారం వరించింది. శ్యామ్ బెనెగల్ వంటి దిగ్ దర్శకుడు ఈ కథలను దృశ్యమానం చేశారు. దానితో, తర్వాత తరాలకు ఈ సంపద చేరింది. అల్పాక్షరాల అనల్పార్ధ రచన అన్నాడు పాల్కురికి సోమనాథుడు. ఆ సూత్రాన్ని అక్షరాలా పాటించినవాడు సత్యం శంకరమంచి. ఒక్క పేజీ నిడివిలోనే అద్భుతమైన కథాకథన శిల్పాన్ని సృజియించి, తెలుగు సాహిత్యజలధిని ఆశ్చర్యంలో ముంచివేసిన ఆధునిక రచయితను తలచుకుందాం. గుంటూరు జిల్లా అమరావతి చాపాడులో మార్చి 3వ తేదీ, 1937లో శేషమ్మ, కుటుంబరావు దంపతులకు జన్మించాడు. 1987 వ సంవత్సరం మే 21వ తేదీ నాడు, యాభైఏళ్ళ నడి వయస్సులోనే అమరపురికి వెళ్ళిపోయాడు. అన్నింటిలోకి తలమానికం అమరావతి కథలు. ఇది 100 కథల సంపుటి. ఏ కథ కూడా ఒక్క పేజీకి మించదు. ఆ చిన్న స్థలంలోనే అద్భుతమైన భవనం నిర్మించిన ఘనత ఆయన సొత్తు. అమరావతి అతనికి బాగా తెలిసిన ఊరు. గడిపిన ఊరు. గాలి పీల్చిన ఊరు. నీరు తాగిన నేల. ఎంతోమంది మనుషులను, మనసులను చూసిన ఊరు. ఆ మట్టి వాసన, ఆ జ్ఞాపకాల నుంచే కథలు అల్లాలని ఎప్పుడో సంకల్పం చేసుకున్నాడు. మస్తిష్కాన్నే పుస్తకంగా చేసుకొని, గుండె గుడిలో కొన్ని కథలు అల్లుకున్నాడు. పురాణం సుబ్రహ్మణ్యశర్మ పూనికతో, వాటిని గుండె నుంచి తీసి, అక్షరబద్ధం చేశాడు. అవి చరిత్ర సృష్టించాయి. ఇంతటి కథకుడు మన తెలుగువాడు కావడం మన భాగ్యం. ఈ కథలు చదివితే తెలుగుదనం, తెలుగు సంస్కృతి, తెలుగు భాష చేరువవుతాయి. ఇటువంటి వారి కృషి వల్ల తెలుగు ఎప్పటికీ దూరమవదనే విశ్వాసం పెరుగుతూనే ఉంటుంది.

# ఏయూలో కొనసాగుతున్న కౌంటింగ్

విశాఖపట్నం : విశాఖ ఆంధ్రా యూని వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ఈఈఈ బ్లాక్ లో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఉదయం 5.00 గంటలకు మలివిడత ర్యాండమైజేషన్ ప్రక్రి యను నిర్వహించి ఆయా టేబుళ్లకు సిబ్బందిని రిటర్నింగ్ అధికారి, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ కేటాయించారు. నిర్ణీత సమయానికి అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో తెరు చుకున్న స్ట్రాంగ్ రూమ్ నుంచి భద్రత నడుమ సీళ్లు వేసిన బ్యాలె ట్ బాక్సులు కౌంటింగ్ కేంద్రానికి తరలించారు.

# ఆధునిక వ్యవసాయ పెట్టుబడుల కోసం.. భాగస్వామ్యం ఎంతో అవసరం

## డిసిసి, డిఎల్ఆర్సి బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు

కడప(విజయ సారథి):వ్యవసాయంలో అధునాతన సాంకేతికతను అవసరమైన పెట్టుబడుల కోసం రైతులకు ఋణ సహకారం అందించాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి బ్యాంకు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ (ఆఅఅ), డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (ఆఒఖీఅ) బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో.. జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల ఋణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రుణాలు అందించడంలో సెప్టెంబర్ మాసంతానికి గాను.. వైఎస్ఆర్ జిల్లా పురోగమనంలో కొనసాగుతున్నందుకు బ్యాంకర్లను అభినందించారు. బ్యాంకర్లు సమర్థవంతంగా పని చేస్తేనే.. ఆర్థిక వ్యవస్థ మరింత దృఢంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా జిల్లాలో డీఆర్డీఏ, మెప్మా పరిధిలోని అన్ని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి.. జిల్లా ఆర్థిక అభివృద్ధిలో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు. జిల్లాలో పేదరిక నిర్మూలన, మహిళా అభివృద్ధి, సాధికారిత... పొదుపు సంఘాల బలోపేతంలోనే సాధ్యం అవుతుందన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశానుసారం వికసిత భారత్ లక్ష్య సాధనలో భాగంగా.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణ ఆంధ్రప్రదేశ్ -2047 దిశగా వైఎస్ఆర్ జిల్లాను కూడా ముందుకు నడిపించాలన్నారు. అందుకుగాను.. "వైఎస్ఆర్ విజన్ యాక్షన్ ప్లాన్ 2024-29" ప్రకారం జిల్లాను ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. అన్ని రంగాల అభివృద్ధికి అపారమైన వనరులు ఉన్న ఆకాంక్ష జిల్లాను రాష్ట్ర, దేశ అభివృద్ధితో పాటు.. గ్లోబల్ ఎకానమీలో కీలక స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. డిఆర్డీఏ, మెప్మా శాఖల అధికారులు స్వయం సహాయక సంఘాల్లో ఆసక్తిని, బిజినెస్ స్కిల్స్ ను అభివృద్ధి చేయాలన్నారు. అందుకోసం బ్యాంకర్లు పొదుపు సంఘాల మహిళలకు రుణాలు అందించి.. ఆర్థిక చేయుతనిచ్చి.. జిల్లాను ఆకాంక్ష జిల్లా లక్ష్య సాధనలో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలన్నారు. సేంద్రియ సాగుబడిలో పండించిన పంట దిగుబడులకు మంచి ఆదరణ లభిస్తుందని.. ఎలాంటి హానికరం లేని నేచురల్ ఫార్మింగ్ ద్వారా వ్యవసాయ సాగుబడిని పెంచే అన్ని రకాల అధునాతన పద్ధతులకు అవరసమైన సాంకేతిక మౌలిక సదుపాయలను సమకూర్చుకునేందుకు రైతులకు అవసరమైన రుణాలను అందించేలా బ్యాంకర్లు ప్రోత్సహించాలన్నారు. ఆ సందర్భంగా.. రాజస్థాన్ రాష్ట్రంలోని ఓ కుగ్రామంలో అధునాతన సాంకేతికతను జోడించి.. సహజ పద్ధతుల్లో వ్యవసాయ సాగును చేస్తూ కోట్ల రూపాయల ఆదాయాన్ని గడిస్తున్న... రైతుల విజయ గాధను ఆన్ లైన్ ద్వారా ప్రదర్శించి ఆ దిశగా.. జిల్లా రైతులను ప్రోత్సహించాలని బ్యాంకు అధికారులకు సూచించారు. భవిష్య తరాలకు ప్రకృతి వ్యవసాయం యొక్క అవసరం, ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయ సాగుబడి, అందులో లాభాలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు విస్తృత స్థాయి అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అంతేకాకుండా కడప సమృద్ధి కార్యక్రమంలో భాగంగా.. జిల్లాలోని ప్రతి మండలం నుండి చురుకుగా ఉన్న స్వయం సహాయక గ్రూపులను, రైతులను గుర్తించి.. వారిని ఈ కామర్స్ బిజినెస్ లోకి అడుగులు వేసేందుకు ప్రోత్సహించాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళను గ్లోబల్ బిజినెస్ ఉమెన్స్ గా ప్రోత్సహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని.. అందుకు సంబంధించి అన్ని రకాల బ్యాంకు శాఖలు ఆయా పట్టణ, గ్రామీణ పరిధిలో రుణ పథకాలకు అర్హత పొందిన లబ్దిదారులకు పెండింగ్ లేకుండా రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. అర్హులైన యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూర్చేలా రుణ సదుపాయాలు కల్పించాలన్నారు. అభివృద్ధి తిరోగమనంలో ఉన్న ఆయా బ్యాంకు శాఖలు అందుకు కారణాలను తెలియజేయాలన్నారు. అలాగే.. బడుగు బలహీన వర్గాల వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్టాండప్ ఇండియా", ముద్ర, గ్రామీణ ఖాదీబోర్డు వంటి ప్రభుత్వ పథకాలతో పాటు.. పంట రుణాలు, విద్యా రుణాలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలపై.. ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బ్యాంకు అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ముందుగా.. జిల్లా లీడ్ బ్యాంకు చీఫ్ మేనేజర్ జనార్ధనం... డిసిసి, డిఎల్ఆర్సి సమావేశం కు సంబంధించిన అజెండా, వివరాలను, పలు శాఖల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న రుణాల ప్రగతిని ఆయా శాఖల అధికారులు కలెక్టర్ కి వివరించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి



గాను 2024 డిసెంబర్ 31వ తేదీ నాటికి జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.17,939 కోట్లకు గాను.. రూ.17,471 కోట్ల మేర రుణాలు మంజూరు చేసి 97.39% ఆర్థిక ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో నాబార్డ్ ఏజిఎం విజయ విహారి, రీజర్వ్ బ్యాంక్ ఎల్డిఓ నవీన్ కుమార్, కెనరా బ్యాంకు ఏజిఎం మురళి మోహన్, ఎస్బిఐ ఎజిఎం వాణీ కిషోర్ కుమార్ రెడ్డి, యూబీఐ ఎజిఎం లక్ష్మీ తులసి, ఏపీజిబి ఎజిఎం శ్రీనివాస ప్రసాద్, కెడిసిసి సీఈఓ రాజమ్మ, డిఆర్డీఏ పిడీలు ఆనంద్ నాయక్, పరిశ్రమల శాఖ జీఎం చాంద్ బాషా, వసాయ అనుబంధశాఖల అధికారులు, డిక్కీ, సిక్కి కో.ఆర్డినేటర్లు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com